Regd No H. 634 Andhra Janatha Hyderabad 6 పేజీలు 7 నయా పైసలు

చేనేత వారోత్సవ ప్రత్యేక సంచిక

ఏ ఫౌంటెన్ కలాల సమస్యలను మావద్ద సరిగ్గా రిపేరు చేసుకోండి
పెన్ కార్నర్
న్యూ తాజ్‌మహల్ హోటల్ ఎదురుగా, సుల్తాన్‌బజార్, హైదరాబాద్
బంగారు పెన్నులకు తిరిగి పాయింటును వేయడం మా ప్రత్యేకత
డీలర్స్: పార్కర్, షెఫర్స్, పెలికాన్
మాంట్ బ్లాంక్, పైలట్ వగైరా
సరి కొత్త స్టాకు వచ్చినది
అన్ని రకములైన రిపేర్లు చేయబడును

ఆంధ్రజనత

200035

సంపాదకుడు: తె. యస్. సుబ్రహ్మణ్యం

తప్పులు లేని చక్కని అచ్చుతో కళ కళ లాడే రంగుల బొమ్మలతో
శ్రీలు గూడా సొగసుగా చదువగలరే
రంగనాథ రామాయణము
శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ, శ్రీ తి. వి. రంగారావ్యులు సంస్కృతము
చక్కని రామాయణ కథా చిత్రములతో 6.00
రాయలు అండ్ కో; కడప, మద్రాసు.

సంపుటి 4 హైదరాబాద్, శుక్రవారం 13-2-1959 సంచిక 219

భవన నిర్మాణ వస్తువుల బ్లాక్ మార్కెటింగ్ శోచనీయం

ప్రభుత్వ రంగంలో తొలి నూనెశుద్ధి కర్మాగారం

1961లో పని ప్రారంభిస్తుందని కేంద్ర గనుల మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

అస్సాంలోని గౌహతి-అమిన్‌గాం ప్రాంతంలో ఒక నూనెశుద్ధి కర్మాగారాన్ని ప్రభుత్వం ప్రప్రథమంగా నెలకొల్పుతున్నదని కేంద్ర గనుల శాఖా మంత్రి శ్రీ మాలవీయా లోక్‌సభలో నేడు వెల్లడి చేశారు.

పై కర్మాగారం 1961 లో పని ప్రారంభిస్తుందని కూడా శ్రీ మాలవీయా అన్నారు.

కాటన్యవిధానం ప్రాముఖ్యం

అఫ్ఘాన్ ప్రధాని వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 11

అంతర్జాతీయ వ్యవహారాలలో తమ దేశం అనుసరిస్తున్న కాటన్యవిధానాన్ని శాంతి సంరక్షణకు చాలా బాగా ఉపయోగపడుతుందని అఫ్ఘనిస్తాన్ ప్రధాని సర్దార్ మహమ్మద్ దావూద్ నేడు ప్రకటించారు.

ఇండియా, అఫ్ఘనిస్తాన్ మైత్రి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన సన్మాన సభలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు.

విచారణ జరపాలని శ్రీ నెహ్రూ ప్రకటన

సరుకు కొరతగా ఉన్నప్పుడు విలాసార్థం పెద్ద భవనాలు నిర్మించటం తగదని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

అసలే కొరతగాఉన్న అత్యవసర భవన నిర్మాణ వస్తువులు బ్లాక్ మార్కెట్‌లో ఎలా ప్రవేశిస్తున్నాయో విచారణ జరగాలని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ జాతీయ భవన నిర్మాణ మండలి మూడవ సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంలో కోరారు.

భవననిర్మాణంలో అత్యవసరమైనవస్తువులు కొరతగా ఉన్నపుడు, ప్రైవేట్ వ్యక్తులు విలాస భవనాలను నిర్మించుకోవటం శోచనీయమని ప్రధాని నెహ్రూ అన్నారు. బ్లాక్ మార్కెట్ నుంచి వీరు ఉక్కును, సిమెంట్‌ను తెచ్చుకోగలుగుతున్నారని చెప్పబడుతున్నది. ఇవి బ్లాక్ మార్కెట్‌లోకి ఎలా వెడుతున్నాయి? ఇదేదో విచారించబడవలసిందే. అని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"వస్తువులు దొరకటం అరుదైనపుడు పెద్దపెద్ద భవనాలలో ప్రజలు కులకటానికి వీలులేదు. అత్యవసరమైన పరిస్థితులలోతప్ప పెద్దపెద్ద ప్రైవేట్ గృహాల నిర్మాణానికి అనుమతించరాదు. ఎవరో విలాసభవనం కట్టుకోవటానికి ఉక్కు, సిమెంట్ వంటి వస్తువులను వృథాచేసుకోవ లేము."

జాతీయ భవన నిర్మాణ మండలిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, చీఫ్ ఇంజనీర్లు, తదితర ఉన్నతాధికారులు సభ్యులు జాతీయ భవన నిర్మాణ సంస్థ (1954 లో స్థాపితం) కార్యక్రమాలను పై మండలి నిర్దేశిస్తుంది. భవన నిర్మాణంలో ఇక్కట్లు తగ్గించటానికి, కార్యక్రమం త్వరితగతిని పూర్తి కావటానికి ఈ సంస్థ కృషి చేస్తుంది.

అధికారకార్యాలయాలకు, సంస్థలకు పెద్ద భవనాలను నిర్మించటాన్ని కాను వ్యతిరేకించటం లేదనీ, అయితే వస్తువులు కొరతగా ఉన్న ఇప్పుడు అత్యవసరమైతేనే తప్ప, వాటిని నిర్మించటం తగదని ఆయన అన్నారు.

భవన నిర్మాణ వ్యయాలను తగ్గించటానికి మండలి చేస్తున్న కృషిని శ్రీ నెహ్రూ ప్రశంసించారు. ఆహార సమస్య తర్వాత చెప్పుకోదగిన రెండవ సమస్య గృహ నిర్మాణమని ఆయన అన్నారు.

కొన్ని ప్రత్యేక సందర్భాలలోతప్ప, కంట్రాక్టర్లను నియమించే పద్ధతికి స్వస్తి చెప్పాలని ఆయన-సూచించారు. కంట్రాక్టర్ల వంటి మధ్యస్థుల నియామకం వల్ల అధికవ్యయం, జాప్యం కూడా జరుగుతుంటాయని ఆయన అన్నారు.

సమావేశం సందర్భంలో యువకులైన కొందరు ఇంజనీర్లకు ఆయన బహుమతులు పంచారు.

అంతకు ముందు గృహ సౌకర్యాల మంత్రి శ్రీ తి. సి. రెడ్డి ప్రధాన మంత్రికి స్వాగత మిచ్చారు.

రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ గత 7వ తేదీన విజయవాడలో చేనేత సప్తాహాన్ని ప్రారంభించిన దృశ్యం

అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు సమైక్య కృషి

రాజకీయ పార్టీలకు ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

అభివృద్ధి ప్రణాళికలను అమలు జరపటంలో దేశం లోని అన్ని రాజకీయ పక్షాలు, యావన్మంది ప్రజలు సహకరించాలని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు విజ్ఞప్తి చేశారు.

మనం తలపెట్టిన బృహత్తర జాతీయ కార్యక్రమాలు ఏ ఒక రాజకీయ పక్షానికి చెందినవి కావనీ, అందు వల్ల బ్రహ్మాండమైన ఈ సాహస కృత్యంలో యావన్మంది సహకారం అవసరమనీ ఆయన అన్నారు.

పార్లమెంట్ ఉభయ సభల నుద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగం పై రాజ్యసభ జరుపుతున్న చర్చలో తోక్యంచేసి కొని ప్రధాని శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు.

మూడవ ప్రణాళికా కాలం ముగిసే నాటికి ఇండియా బడుగుదేశ స్థితిని అధిగమించి, స్వయంగా అభివృద్ధి చెందే దేశంగా మారగలదని శ్రీ నెహ్రూ అన్నారు. వచ్చే ఏడు సంవత్సరాలలో సమైక్య, నిర్విరామ కృషి అనవసరమని ఆయన ఉద్బోధించారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"అపార సహకృషి జరగనిదే, మనం ముందున్న బృహత్తర కార్యక్రమాలను సాధించలేము. ఇటువంటి సహకారం లేనిదే ఎంతసమర్థవంతమైన ప్రభుత్వమైనా విజయవంతం కాలేదు. అంటే నా నాయకత్వం ఉన్న ప్రభుత్వం, దేశ సమస్యలన్నింటినీ సాధించి వేయగలంతటి తెలివైనదనీ, సమర్థవంతమైనదనీ నేను అనటం లేదు. మనమేదైనా సాధించామంటే అది ప్రజల సహకారంవల్లనే. ఎవరి అభిప్రాయాలను వారు మార్చుకోనక్కర లేకుండా ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు. అయితే మన ముందున్న మహత్తర కార్యక్రమం ఏ ఒక పార్టీది కాదనీ, జాతి అంతటదనీ గ్రహించాలని సభలో ఉన్నవారికి, ఇతరులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. బ్రహ్మాండమైన ఈ సాహస కార్యంలో యావన్మంది సహకారాన్ని కోరుతున్నాం."

ఆహార సమస్య

దేశంలో ఆహార పరిస్థితిని ప్రస్తావించి ప్రభుత్వం పరిస్థితిపట్ల తృప్తిపడ నిర్లక్ష్య వైఖరి నవలంబించటం లేదనీ, రెండు సంవత్సరాలపాటు యాతన అనుభవించిన తర్వాత, వరపంట బాగా పండడం, గోధుమకూడా బాగా పండే సూచనలు కనిపించటంతో దేశం కష్టాల నుంచి కడతేరే మార్గం పట్టినదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

"ప్రభుత్వం మరి కొన్ని ముఖ్య నిర్ణయాలను కూడా గైకొన్నది. మొదటి ఆహార ధాన్యాల్లో ప్రభుత్వ వ్యాపారానికి సంబంధించినది. రెండవది ఆహారోత్పత్తి పంపకాలకు సంబంధించినది" అని ఆయన అన్నారు.

ప్రభుత్వ ధాన్యం వ్యాపారాన్ని ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలాఅన్నారు:

"ఆహార మంత్రి శ్రీ జైన్ చెప్పిన విషయాన్నే నేను కూడా స్పష్టం చేస్తాను. ఆహార ధాన్యాల వ్యాపారం ప్రభుత్వ పరంగా జరగాలన్న విషయమై నూతన నిశ్చయములైనాం. చివరి వరకు పట్టుదలతో కొనసాగిస్తాం. మనం ఈ నిర్ణయాన్ని గైకొన్నపుడు, దానిని అమలు జరపటానికి సాధనాలు లేవు. అందువల్ల తప్పనిసరిగా, ప్రభుత్వ పక్షాన పూర్వపు టోకువ్యాపారస్తులు ధాన్యాలను కొనేటట్టు వారికి లైసెన్సుల నివ్వటం జరుగుతుంది. ఇదేమంత తృప్తికరమైన ఏర్పాటు కాదు. టోకు వ్యాపారస్తులందరినీ సులభంగా అదుపులో పెట్టలేము, అదీగాక మనం నిర్ణయించిన ఈ విధానానికి వారు ఇష్టపడటం లేదు "తనది కానివనని". ఒక వ్యక్తికాని, లేక ఒక గ్రూపుగాని చేయాలని మనం పురమాయిస్తే చిక్కులు లైదేరుతాయి ఇందుకు ఇప్పుడు మనం చేయగలిగిందేమీ లేదు. ఇక ముందు జరగాలని మనం తలపెట్టిన సహకార ఉద్యమం ఇది వరకే జరిగి ఉంటే ఈ చిక్కులన్నీ తొలగిపోయి ఉండేవి. అందువల్ల ఇతర విషయాలేగాక ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని గ్రామాలలోనూ, ఇతర చోట్లా కూడా సహకార సంస్థలను అభివృద్ధి పరచాలి."

వరంగల్ లో ఇంజనీరింగ్ కళాశాల

వచ్చే జులై నుంచి ప్రారంభం కాగలదని లోక్ సభలో మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

వరంగల్‌లోని ఇంజనీరింగ్ కళాశాల వచ్చే జూలై మాసంలో ప్రారంభింపబడుతుందని కేంద్ర మంత్రి హుమాయూన్ కబీర్ నేడు లోక్‌సభలో వెల్లడి చేశారు.

పై కళాశాలకు కావలసిన వసతిని రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా ఏర్పాటు చేసింది.

కళాశాలను నెలకొల్పటానికిసుమారు 250 ఎకరాల స్థలం ఒకచోట నిర్ణయించబడినదని, ఆ స్థలాన్ని స్వాధీన పరచుకునే కార్యక్రమం ప్రారంభమైనదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియపరచినట్టు కూడా శ్రీ కబీర్ వెల్లడి చేశారు.

సభ్యులకు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఆదేశం

బడ్జెట్ సమావేశాలలో ఎవరూ గైర్‌హాజర్‌కారాదని

హైదరాబాద్, ఫిబ్రవరి 12

సోమవారం నాడు ఇక్కడ ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశం అతి ప్రధానమైనదని, ఆ సమావేశానికి సభ్యులందరూ హాజరు కావాలని, సమావేశం ప్రారంభమైనది మొదలు, సమాప్తమయేవరకు ఏ ఒకరు కూడా రాజధానిని వదిలి వెళ్ళరాదని తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి సభ్యులందరకు నేడొక సర్క్యులర్ పంపారు.

కొత్త పార్టీని నెలకొల్పు కొనటానికి కాంగ్రెస్‌లోని తిరుగుబాటు వారులు ఇదే సమయంలో విజయవాడలో సమావేశం కాబోతున్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 11

నల్లగొండ జిల్లా లో వేరుసెనగ పంటకు వేసిన ప్రత్యేకపన్ను 1938 ఫసలీకి ప్రభుత్వం రద్దుచేసింది.

భారత దేశంపట్ల పాకిస్తాన్ వైఖరిలో మార్పు వచ్చే సూచన

వివాదాల పరిష్కారానికి అయూబ్ ఖాన్ కృషి చేయగలరట

కరాచీ, ఫిబ్రవరి 12

భారత దేశంతో స్నేహ సంబంధాలను పెంపొందించుకుని, కాశ్మీర్ కాల్వ నీటి తగాదాలతో సహా అన్ని వివాదాలను ఉభయ పక్షాలకు గౌరవ ప్రదమైన విధంగా పరిష్కరించుకోవాలని తాను వాంఛిస్తున్నట్టు, మాజీ భారత సర్వసేనాధిపతి జనరల్ కరియప్పతో జరిపిన సంభాషణలలో పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ ఆయూబ్ ఖాన్ తెలియజేశారు.

ఆసియా ఆఫ్రికా సుహృద్భావ సంఘం అధ్యక్షుడైన జనరల్ కరియప్ప ఇక్కడ సుహృద్భావ పర్యటన జరుపు

(మిగతా 6వ పేజీలో)

చైనా అధ్యక్షునితో అజయ ఘోష్ చర్చలు

హాంకాంగ్, ఫిబ్రవరి 12

చైనా అధ్యక్షుడు శ్రీ మావో సేటుంగ్, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయకుమార్ ఘోష్ గార్లు నేడు పెకింగ్‌లో చర్చలు జరిపినట్టు నవచైనా వార్తా సంస్థ ప్రకటించినది.

ఆంధ్ర-మద్రాస్ సరిహద్దు వివాదాలు

సత్వర పరిష్కారానికి కేంద్రం కృషి చేస్తున్నట్టు పండిట్ పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

మద్రాసు-ఆంధ్రప్రదేశ్‌ల సరిహద్దు తగాదాలు వీలున్నంత త్వరలో పరిష్కరించటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కేంద్ర దేశీయాంగ మంత్రి పండిట్ పంత్ నేడు లోక్ సభలో వెల్లడి చేశారు.

ప్రస్తుతం కేంద్రం సలుపుతున్న కృషి ఫలించినట్టయితే పై తగాదా పరిష్కారానికి ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలోనే ఒక బిల్లును ప్రవేశ పెట్టాలని కూడా కేంద్రం ఆలోచిస్తున్నట్టు శ్రీ పంత్ సభ్యులకు తెలియపరిచారు.

ఉభయ ప్రభుత్వాల సరిహద్దుల నిర్ణయానికి సంబంధించిన శాసనంలో చేర్చబడవలసిన అంశాలపైన ఆంధ్ర, మద్రాస్ ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపటం అయినదని, ఆంధ్రప్రదేశ్, మద్రాస్ సరిహద్దుల నిర్ణయం కిల్లుకు సంబంధించిన ప్రాథమిక ముసాయిదా రాష్ట్ర ప్రభుత్వాలకు నవంబర్ 17వ తేదీన అందచేయబడినదని, దానిపైన ఆయా రాష్ట్ర ప్రభుత్వాలఅభిప్రాయాలు ఇటీవలనే కేంద్రానికి చేరినవని కూడా శ్రీ పంత్ తెలియచేశారు.

సరిహద్దుల నిర్ణయానికి సంబంధించిన కొన్ని వివరాలపైన రాజీ చేసుకోవలసిన అవసరం కొంత ఉన్నదని, వాన్నిగురించి కూడా రాష్ట్రప్రభుత్వాలకు తెలియ పరచటం జరిగిందని పండిట్ పంత్ వెల్లడిచేశారు.

అగ్నిమాపక దళాలకు ఉన్నత శిక్షణ

హరిజన అభ్యర్థులకు ప్రత్యేక సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

నాగపూర్‌లోని జాతీయ అగ్నిమాపకదళ కళాశాలలో ప్రాథమిక శిక్షణ పొందే హరిజన అభ్యర్థులకు శిక్షణ కాలంలో నెల 1 కి 110 రూపాయల చొప్పున "స్టైఫండ్" (జీతం) ఇవ్వబడుతుందని నేడొక అధికార ప్రకటన వెలువడినది.

వెనుకబడిన తరగతులవారికి, గిరిజనులకు మాదిరిగానే హరిజన విద్యార్థులకు కూడా ప్రత్యేక సౌకర్యాలను కొన్నింటిని ఏర్పాటు చేస్తూ, వారినుంచి శిక్షణకు సంబంధించిన జీతం వసూలుచేయబడదని కూడా పైప్రకటన వెల్లడిచేసింది.

అగ్నిమాపక దళానికి సంబంధించిన ప్రాథమిక శిక్షణ తరగతులు రెండింటిలోను హరిజనులకు రెండేసి స్థానాలు చొప్పున ప్రత్యేకింపబడతాయని కూడా పై ప్రకటనలో ఉన్నది.

175 రూపాయలకు మించని రాబడిగల అభ్యర్థులకు, 300 రూపాయల ఆదాయానికి లోపునఉన్న పోషకుని ఆధీనంలో ఉండే అభ్యర్థులకు వారివారి తెలివి పాటలు ఆధారంగా కొన్ని ప్రత్యేక సౌకర్యాలు కల్పింపబడతాయని అధికార ప్రకటన తెలుపుతున్నది.

ఇరాక్ నూత్న మంత్రి వర్గంలో చీలికలు

కైరో, ఫిబ్రవరి 11

48 గంటల క్రితం ఏర్పడిన ఇరాక్ కొత్త మంత్రి వర్గంలో చీలికలు వచ్చినట్టు, దానికి తోడుగా దేశం ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో అల్లర్లు ప్రారంభమైనట్టు నేటిసాయంత్రం ఇక్కడికి చేరిన వార్తలు అరబ్ వర్గాలలో ఎంతో ఆందోళన కల్గించినది.

సమైక్య అరబ్ రిపబ్లిక్ విధానాలను తీవ్రంగా విమర్శిస్తున్న ఒక కమ్యూనిస్టు దిన పత్రికను మూసివేయాలని జాతీయ సారథ్య శాఖా మంత్రి జనరల్ కేసిం ఆజ్ఞలను ప్రధాని కాశిమ్ తలక్రిందులు చేయటమే ఈ చీలికలకు కారణమని తెలుస్తున్నది.

బొంబాయి, ఫిబ్రవరి 12

ఆఫ్ఘన్ ప్రధాని మహమ్మద్ దావూద్ నేటి మధ్యాహ్నం ఇక్కడి నుంచి విమానంలో జయపూర్ వైపు వెళ్ళారు.

న్యూయార్క్ పత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 12

ప్రారంభ ధర	35.43
ముగింపు ధర	35 24

ప్రభుత్వ పరంగా ఆహార ధాన్యాల వ్యాపారం

వాణిజ్య వర్గాల ప్రతిఘటన లక్ష్యం చేయబడదని కేంద్ర మంత్రి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

వ్యాపార వర్గాలు ఎంతగా ప్రతిఘటించినా ప్రభుత్వ పరంగా ఆహార ధాన్యాల వ్యాపారం కొనసాగింప బడాలన్న నిర్ణయం అమలు జరుపబడి తీరుతుందని కేంద్ర ఆహార శాఖా మంత్రి శ్రీ ఎ. పి. జైన్ నేడు రాజ్య సభలో పునరుద్ఘాటించారు.

పై ప్రతిపాదనకు సంబంధించిన అధికార పరిశీలక సంఘ నివేదిక రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయబడినదని కూడా శ్రీ జైన్ తెలియ చేశారు.

ధాన్యాల ధరలు, ప్రత్యేకించిగోధుమల, వాటి అభిప్రాయాలు ఇప్పుడిప్పుడే తమకు చేరుతున్నవని శ్రీ జైన్ అన్నారు. ప్లానింగ్ కమిషన్ కూడా పై సమస్యనుగురించి ఆలోచిస్తున్నట్టు, ఆ విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాగానే ఆ పథకం ప్రవేశపెట్టబడనున్నట్టు కూడా శ్రీ జైన్ వెల్లడి చేశారు.

ప్రభుత్వపరంగా జరుగనున్న ఆహార ధాన్యాల వ్యాపారం యొక్క స్వరూపాన్ని పూర్తిగా దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌లో దానికి సంబంధించిన కార్యక్రమం ప్రారంభింప బడినట్టు 1959 జనవరిలో దేశంలోని ఆహార ధాన్యాల ధరలు, ప్రత్యేకించిగోధుమల, పప్పుధాన్యాల ధరలు విపరీతంగా పెరిగినాయని, ఆ పెరుగుదలను అరికట్టడానికి విదేశాల నుంచి దిగుమతి చేసుకోబడిన గోధుమ కేంద్ర నిలువలు అధికంగా విడుదల చేయటం జరిగిందని శ్రీ జైన్ ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిచ్చారు. గోధుమలు మొదలైన పప్పుధాన్యాలనిలువలుఅమితంగాఎక్కడైనా ఉన్న పక్షంలో వీలున్నచోట వాటిని స్వాధీన పరచుకొన వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశింప బడినాయని కూడా శ్రీ జైన్ తెలియ పరిచారు.

(మిగతా 6వ పేజీలో)

WE UNDERTAKE INVISIBLE MENDING
VERY REASONABLE CHARGES
Fashions
ELECTRIC DRY-CLEANERS

'కోప్ ఫాబ్రికు'
* సొగసైన నేతకు
* ముచ్చటైన డిజైనులకు
* పక్కా రంగులకు
* ఎక్కువ మన్నికకు
ప్రసిద్ధిగాంచినవి.
ఆంధ్ర ప్రదేశమందంతటను గల మా అన్ని డిపోలలోను మద్రాసు మరియు బెంగుళూరు, బరంపురం, పర్లాకిమిడి, కటక్ నగరములలోనున్న మాడిపోలలో అమ్మబడును.
ఈ సప్తాహ వారములలో మీరొక పర్యాయము మా డిపోలను దర్శించి చేనేత గుడ్డలను విరివిగా కొనప్రార్థన.
ఆంధ్ర దేశ చేనేత సహకార సంఘము
గవర్నర్‌పేట, విజయవాడ-2

విళంబినామ సంవత్సరం

శుక్రవారం, ఫిబ్రవరి 13, 1959
మాఘ శుద్ధ షష్ఠి
షష్ఠి పూర్తి
ఆశ్వని పూర్తి
వక్రమి రా॥ 2-52 మొ॥ 4-38కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4402
మేనేజ్‌మెంట్: 4950

శుక్రవారం, ఫిబ్రవరి 13, 1959

హర్షదాయకం

సైప్రస్ విషయంలో గ్రీస్, టర్కీ ప్రధానులు సమాధాన పూర్వకమైన ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొనటం అత్యంత హర్షదాయకం.

అనేక సంవత్సరాలుగా సైప్రస్ సమస్యఅపరిష్కృతంగా నిలిచి ఉండటానికి గ్రీస్, టర్కీల మధ్య గల అభిప్రాయ భేదాలే కారణమనుకుంటే, జూరిచ్ చర్చలలో ఉభయ ప్రధానుల మధ్య జరిగిన ఒప్పందం ఈ సమస్య తక్షణ పరిష్కారానికి దారి తీయగలదని ఆశించటం అసమంజసం కానేకదు. "విభజించి, పాలించటం" అనే విధానానికి ఈ ఒప్పందం గొడ్డలి పెట్టు.

సైప్రస్ ప్రజల సహజ, చిరకాల వాంఛ గ్రీస్‌లో తమ ద్వీపం సంలీనం కావాలని. సైప్రస్ జనాభా 518,700. వీరిలో గ్రీకులు 412,500. న్యాయంగా చూస్తే, గ్రీకులదే అత్యధిక మెజారిటీ కనుక, వారి కోర్కె ప్రకారం సైప్రస్‌ను గ్రీస్‌లో అంతర్భాగంగా చేర్చివేయ వలసినదే. కాని బ్రిటిష్ వారికి సైప్రస్‌ను వదులు కొనటం ఇష్టం లేదు. యుద్ధ తంత్రరీత్యా సైప్రస్ ఒక కీలక స్థావరం. సూయజ్ వివాదం సందర్భంలో ఈజిప్టుపై దాడి జరపటానికి బ్రిటిష్ బాంబర్ విమానాలు, యుద్ధ నౌకలు సైప్రస్ నుంచే తరలి వెళ్లినవి. అయితే, గ్రీస్ కు కూడా ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో సభ్యత్వం ఉన్నది కనుక, సైప్రస్ ద్వీపం గ్రీస్‌లో చేరినంత మాత్రాన యుద్ధ తంత్రం ఏ విధంగానూ దెబ్బతినదు కనుక సైప్రస్ ప్రజల హక్కులను నిరాకరించటానికి పై విషయాన్ని ఒక కారణంగా పేర్కొనటానికి వీలు లేకపోయింది. అందుచేత, బ్రిటిష్ వారు సైప్రస్‌లో మైనారిటీ వర్గంగా ఉన్న తురుష్కులను (జనాభా 92,000) దెబ్బ గొట్టారు. వారికీ, గ్రీస్ పైప్రియట్లకు మధ్య స్పర్ధలు సృష్టించారు. సైప్రస్‌ను గ్రీస్ లో అంతర్భాగంగా చెయ్యాలని గ్రీక్ పౌరులు కోరితే, తురుష్కులు దానిని తీవ్రంగా ప్రతిఘటించారు. గ్రీక్ పౌరులు ఈ ఆందోళనకు స్వస్తి చెప్పి సైప్రస్‌కు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వాలని కోరారు. కాని దీనికి కూడా తురుష్కులు ప్రతిబంధకాలు సృష్టించారు. ఇండియాలో మహమ్మదాలీ జిన్నా కోరినట్లుగానే, సైప్రస్‌లో టర్కిష్ మైనారిటీ వర్గం సైప్రస్‌ను విభజించాలని ఒక నినాదాన్ని లేవదీసారు. తురుష్కుల పక్షాన టర్కిష్ ప్రభుత్వం గ్రీకుల తరపున గ్రీక్ ప్రభుత్వం తో క్యం కత్తి చుట్టటంతో, ఈ సమస్య కేవలం రూపం ధరించి నది. గ్రీస్‌తో సైప్రస్ లీనీకరణ గాని, సైప్రస్ విభజన కాని ఎంత మాత్రం సాధ్యం కాదని రాను రాను స్పష్టమైనది. ఇంతే కాదు, టర్కీ, గ్రీస్ సామరస్య పూర్వకంగా ఈ సమస్యను పరిశీలించి, ఏదో ఒక పరిష్కార మార్గాన్ని అన్వేషించక పోతే సైప్రస్‌లో ఒక వైపున జాతీయ శక్తుల విజృంభణ, మరొక వైపున బ్రిటిష్ వారి ప్రతీకార చర్యలు, రక్తపాతం కొనసాగటం తథ్యమని కూడా ఇటీవలి సంఘటనలు స్పష్టం చేసినవి. ఈ పరిస్థితులలోటర్కీ, గ్రీస్ ప్రధానులు సమావేశమై సైప్రస్ స్వతంత్ర రిపబ్లిక్‌గా అవతరించాలన్న విషయంపై ఏకాభిప్రాయానికి రావటం పెద్ద విశేషమే. ఇందుకు నిజంగా ఉభయ ప్రధానులు అభినందనీయులని చెప్పక తప్పదు. సైప్రస్‌లో ఇప్పుడు ప్రశాంత వాతావరణం ఏర్పడి ఉన్నది. కనుక, బ్రిటిష్ ప్రభుత్వం పై ప్రాతిపదికపై సైప్రస్ సమస్య పరిష్కారానికి అంగీకరించగలదని ఆశించవచ్చును.

రాయబారులద్వారా విదేశాంగ మంత్రుల సమావేశానికి సన్నాహాలు

జర్మనీపై రష్యాకు పంపనున్న సమాధానంలో నాటో రాజ్యాల సూచన

పారిస్, ఫిబ్రవరి 11

జర్మన్ సమస్యపై రష్యా ఇటీవలచేసిన కొత్త ప్రతిపాదనలకు పశ్చిమ రాజ్యాలు పంపనున్న సమాధానం ముసాయిదాను నాటో శాశ్వత మండలి ఈ రోజున చర్చించినది.

ఈ ముసాయిదా లేఖ నాటో ప్రభుత్వాల పరిశీలనకు పంపబడింది. ఈ వారాంతంలో బహుశా శుక్రవారం నాడు శాశ్వతమండలి తిరిగి సమావేశం జరుపగలదని భావించబడుతున్నది.

ఈ సమాధానంలో నాటో దేశాలు కొత్త పద్ధతిని సూచించటంలేదని, అగ్ర రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం ఏర్పాటుచేసే నిమిత్తం రాయబారులద్వారా సంప్రదింపులు జరపటానికి పశ్చిమ రాజ్యాలు సిద్ధంగా ఉన్నాయని తెప్పటం మాత్రమే జరిగిందని ఒక వర్గం ద్వారా తెలిసినది.

కొత్త సైనికఒడంబడిక కుదుర్చుకోలేదట

బ్రిటిష్ రక్షణమంత్రి వివరణ

లండన్, ఫిబ్రవరి 11

కరాచీలో ఇటీవల జరిగిన బాగ్దాద్ కూటమి మంత్రిమండలి సమావేశం అనంతరం కొత్తగా బ్రిటన్ సైనిక ఒడంబడిక ఏదీ చేసుకోలేదని రక్షణ మంత్రి డాంకన్ సాండిస్ నేడు కామన్స్ సభలో తెలిపారు.

భారత, పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దు సర్దుబాట్లు

పశ్చిమ బెంగాల్ ఎగువ సభలో విమర్శకులకు ముఖ్యమంత్రి హామీ

కలకత్తా, ఫిబ్రవరి 10

న్యాయంగా భారత దేశానికి చెందవలసిన ఒక అంగుళం భూమిని కూడా పాకిస్తాన్‌కు బదిలీ చేయకుండా "పోరాటం" సాగిస్తామని పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నేడు రాష్ట్ర ఎగువ సభలో అన్నారు.

పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్ మధ్య సరిహద్దు సర్దుబాట్లను ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. ఈ రాష్ట్రానికి చెందవలసిన భూమిని పాకిస్తాన్ కు "దానం" చేస్తున్నారని వారన్నారు.

ఈ విమర్శలకు సమాధానమిస్తూ ముఖ్య మంత్రి సరిహద్దు సర్దుబాట్లు విధిపార్లమెంటు పరిశీలించే ముందు శాసన సభకు పంపబడుతుందని ముఖ్య మంత్రి అన్నారు.

కలకత్తా, ఫిబ్రవరి 11

కలకత్తా నగరవాసులకు తగినంతగా విద్యుత్ సరఫరా చేయాలని నినాదాలుచేస్తూ ఇక్కడ అసెంబ్లీ సమీపంలో వెయ్యి మంది ప్రదర్శనలు చేశారు.

పెట్టుబడి లోపాన్ని తొలగిస్తే చేనేత పరిశ్రమకు మరింత అభ్యుదయం

గ్రామీణ ఆర్థిక రంగాన్ని పటిష్టపరచటానికి తోడ్పడటంలోను, నిరుద్యోగ సమస్యను పరిష్కరించే విషయంలోను చేనేత పరిశ్రమ ప్రాముఖ్యాన్ని బట్టి వేరే చెప్పవలసిన అవసరం లేదు. వస్త్రపరిశ్రమకు సంబంధించి ప్రభుత్వం అవలంబించిన విరుద్ధ విధానాల ఫలితంగా చేనేత పరిశ్రమను గత అనేక దశాబ్దాలుగా ఎన్నోవిధాల దెబ్బతినటం జరిగినది. అయినప్పటికీ చేనేత పరిశ్రమ అనేక అష్టకష్టాలన్నిటినీ ఎదుర్కొని ప్రత్యేకించి మిల్లు వస్త్రాలు, మర మగ్గాల పోటీని తట్టుకొని ప్రభుత్వం నుంచి ఎటువంటి రక్షణగాని అవసరం లేకుండా తనంతట

రచన:

శ్రీ కొండా లక్ష్మణ్,

డిప్యూటీ స్పీకర్, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ

తాను మనగలిగిందంటే దాని శక్తి సామర్థ్యాలను అభినందించక తప్పదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చేనేత పరిశ్రమ విషయంలో (దానిని రక్షించి ప్రోత్సహించటానికి) ప్రభుత్వం కొంత ఎక్కువశ్రద్ధ వహించటం ప్రారంభించినది. 1953-54 సంవత్సరంలో ప్రవేశపెట్టబడిన సెస్సునిధి ప్రణాళికలు పరిశ్రమకు ఎన్నోవిధాల తోడ్పడ్డాయి. చేనేత పరిశ్రమ శ్రేయస్సును కాంక్షించి గత అయిదేళ్ళలో ఇంకా అనేకం మంచి పనులు జరిగాయి. కాని దురదృష్టావశత్తు మర మగ్గాలవిషయంలో మట్టుకు– అఖిలభారత చేనేత బోర్డులోని అనధికార సభ్యులు పదే పదే వారించినప్పటికీ– కేంద్ర ప్రభుత్వం వాటిని దేశం అంతటా ప్రవేశపెట్టటానికి నిర్ణయం గైకొన్నది. అయితే ఆంధ్ర ప్రదేశానికి సంబంధించినంతవరకు మర మగ్గాల విషయంలో కేంద్రంవిధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో చాలామంచి మార్గాన్ని అవలంబించినది. చేనేత రంగంలో మర మగ్గాలను ప్రవేశపెట్టటం అనే విధానాన్ని (దేశంలో ఎక్కడైనా సరే) కేంద్రప్రభుత్వం ఇకమీదట ప్రోత్సాహించదు. ఈ సందర్భంలో ఇది చాలా సంతృప్తి కరమైన విషయం. కాని ఒక ముఖ్య విషయం మట్టుకు మనం దృష్టిలో ఉంచువాలి, యాంత్రిక విజ్ఞానంలో (పెక్కాలజీలలో) త్వరితగతిని అనేక విప్లవాత్మకమైన మార్పులు జరుగుతూ ఉంటే మనం ఎప్పటికీ పాత యంత్రాంగాన్నే పట్టుకొని దానితో పని జరుపుకోవటం సంభవం కాదు. కాబట్టి చేనేత పరిశ్రమలో నూతన యంత్రాంగాన్ని ప్రవేశపెట్టవలసిన అత్యవసరాన్ని గమనిస్తూనే మానవ శక్తి వినియోగం, దేశంలో నిరుద్యోగం మొదలైన సమస్యలను గూర్చి ఆలోచించి వాటినితప్పనిసరిగా దృష్టిలో ఉంచుకోవాలి. చేనేత పరిశ్రమలో "నేత" "ప్రాసెసింగ్" విషయాలలో నూతన పద్ధతులు ప్రవేశపెట్టటం శుభసూచకమైన విషయం.

చేనేత పారిశ్రామికులకుగాను-చేనేత సహకార సంఘాలకు గాక, పెట్టుబడిలోపం అన్నది ప్రస్తుతం తీవ్రంగా ఎదుర్కొంటున్నది ఇదే అన్నిటికంటె ప్రధాన సమస్య. ఉత్పత్తిని పెంచటం మాట అటుంచి సాగుతున్న ఉత్పత్తి కొనసాగించటానికి, దానిని మార్కెట్‌లో ప్రవేశింప చేయటానికి తగిన నిధులు లభించటంలేదు. మార్కెటింగ్ కార్యక్రమాలకుగాను చేనేత పారిశ్రామికులకు, చేనేత సహకార సంఘాలకు 32 కోట్ల రూపాయలు అప్పు ఇవ్వటానికి ఇండియా రిజర్వు బ్యాంకు అంగీకరించినది. కాని ఎంత ప్రయత్నించినప్పటికీ, ఏవో కొద్ది రాష్ట్రాలలో సహకార సంఘాలవారికే కొన్ని లక్షల మాత్రం లభించాయి. చేనేత గుడ్డలపై రిబేటుకు సంబంధించిన సబ్సిడీ బిల్లులు చెల్లించడంలో ఆలస్యం జరిగి లక్షలాది రూపాయలు (ఉత్పత్తి విషయంలోగాని, మార్కెటింగు కార్యక్రమాలకుగాని) సహకార సంఘాలకు వినియోగపడకుండా పోతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యలను గూర్చి తీవ్రంగా ఆలోచించకపోయినట్లైతే చేనేత పరిశ్రమ పరిస్థితి, ప్రత్యేకించి చేనేత సహకార సంఘాల పరిస్థితి చాలా తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉన్నది. దాని మూలంగా సెస్సు నిధి ప్రణాళికల ద్వారా మంచి పని అంతా ఒక్కదెబ్బలో తుడుచుకుపోయి పరిస్థితి వెనుకటి పీల్చ స్థితికి దిగజారి పోవచ్చు.

ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ చేనేత పరిశ్రమ వాటినన్నిటినీ తట్టుకొని ఉత్పత్తి పెంచడంలోను వస్త్రాల అందచందాలను అభివృద్ధి చేయటంలోను చెప్పుకోతగ్గంత ఎంతో అభ్యుదయాన్ని సాధించినదన్న విషయం సర్వవిదితం. ఈ అవరోధాలు కనుక లేకపోతే గనుక బడి నట్లయితే వినియోగదారులను సంతృప్తిపరచటంలో పరిశ్రమ ఇంకా ఎంతో అభివృద్ధిని సాధించగలదనటంలో నాకు ఎంతమాత్రం సందేహం లేదు.

వ్యవసాయం తర్వాత దేశంలో అనేక మందిని పెంచి పోషిస్తున్న రెండవ జీవనోపాధి అయిన ఈ పరిశ్రమను రక్షించటం, పెంపొందించటంలో ప్రజలు, ప్రభుత్వం యథాశక్తి తోడ్పడగలరని ఆశిస్తున్నాను.

చేనేత పరిశ్రమ: సహకారం

భారత దేశపు కుటీర పరిశ్రమలలో చేనేత పరిశ్రమదే అగ్ర తాంబూలమని చెప్పవచ్చును. ఎందువల్లనంటే, లక్షలాది ప్రజలకి దీని మూలంగా బ్రతుకుతెరువు లభిస్తుంది. కేవలము అనేక మందికి జీవిక యేర్పరుస్తున్న కారణంగా మాత్రమే యిది ప్రధాన పరిశ్రమని కాదు. తరతరాలుగా వంశ పారంపర్యంగా చేనేత పారిశ్రామిక కుటుంబాలలో యీ అపూర్వమైన వృత్తికి సంబంధించిన నైపుణ్యం, రక్తతః సంక్రమించి వుండటం వల్ల, యీ పరిశ్రమకి జగద్విఖ్యాతి యేర్పడడం రీత్యానూ అందుమూలంగా భారత దేశానికి పేరు

రచన:

శ్రీ వి. వి. దేవో

ఆలిండియా హ్యాండ్‌లూమ్ బోర్డు

ప్రఖ్యాతులు యినుమడించడం రీత్యానూ గూడా యీ పరిశ్రమ మన కుటీర పరిశ్రమలలో ప్రధానమైనదని చెప్పాలి

ఆలిండియా హ్యాండ్‌లూమ్ బోర్డు యీ పరిశ్రమ ప్రస్తుత పరిస్థితికి రెండు కారణాలున్నాయని గ్రహించింది. ఒకటి, మానవ సంబంధమైనది. రెండవది వృత్తికి చెందినది. చేనేత పారిశ్రామికులకు సంబంధించినంతవరకు యిది వంశపారంపర్యంగా చేనేత వస్త్రాలను వుత్పత్తి చేయడానికి సంబంధించినది, ఎన్ని అవాంతరాలు వచ్చినా అతగాడు యీ వృత్తిని విడిచి పెట్టలేదు. ఇక రెండవది, అంటే అసలు వృత్తికి సంబంధించినది...పనిముట్ల విషయము. పనిముట్లే గాక, (యిది చాలా పాతకాలపువి) నిష్ఠురమైన దారిద్ర్యమూ, కావలసిన ముడి పదార్థాలు సరసమైన ధరలకు లభ్యమయ్యేట్లు చేసే సరియైన సన్నాహము లేకపోవడమూ, కూడా రైన చేనేత వస్త్రాలను గిట్టుబాటు ధరలకు అమ్మకం చేసే ఏర్పాట్లు లేకపోవడము, యివన్నీ కూడా చేనేత పారిశ్రామికునికి యీ పరిశ్రమ ఆర్థికంగా లాభకారి కాకుండా చేశాయి.

అందుచేత చేనేత పరిశ్రమ సుస్థిరమైన దిగా వ్యవస్థీకరించాలంటే, సహకారోద్యమం ద్వారానే సాధ్యమని హ్యాండ్‌లూమ్ బోర్డు భావించింది.

ఈ నిర్ణయం ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధ్యమైనంత మంది చేనేత వారిని సహకార సంఘాలలో చేర్పించడానికి కృషి చేస్తున్నాయి పరిశ్రమకు కావలసిన నూలు, రంగులు వంటి ముడి పదార్థాలు సరసమైన ధరలకు వీరికి లభింప జేయడానికిన్నీ, సాంకేతికమైన సహాయ, సలహాలు యిప్పించడానికిన్నీ తయారైన సరుకు గిట్టుబాటు ధరకు అమ్మకం చేయడానికిన్నీ యీ చేనేత సహకార సంఘాలు యేర్పరుస్తున్నాయి.

వివిధ రాష్ట్రాల్లో యీ చేనేత సహకారోద్యమం భిన్న దశలలో ఉన్నది. అగ్రణులలో ఆంధ్ర ప్రదేశ్ ఒకటి.

ఆంధ్రప్రదేశ్ ముందంజ

ఆంధ్ర ప్రదేశ్‌లో చేనేత పారిశ్రామికులు తెప్పరగినంతగా తమ సంస్థల్ని సహకార పద్ధతుల మీద చక్కగా నిర్వహించుకొంటున్నారు ఈ సంఘాలు వీరికి అనేక విధాల సహాయపడుతున్నాయి. ముడి పదార్థాలు సప్లయి చేయడంలోనేమి, తయారైన సరుకు అమ్మజూపడంలోనేమి, యెంతో చేస్తున్నాయి. మేలు రకపు పనిముట్లు ఇవ్వడానికీ, పరిశ్రమలో కొత్త రకపు వుత్పత్తి పద్ధతులు ప్రవేశపెట్టడానికీ, డిజైన్లు సృష్టించే చిన్న చిన్న ఫ్యాక్టరీలు నెలకొల్పడానికీ, తయారైన చేనేత వస్త్రాన్ని తళుకు చేసి నాణ్యపు గుర్తులు ముద్రవేయడానికీ, రకరకాల స్కీములు ప్రవేశపెడుతున్నారు.

ఆంధ్రలోపలే కేవలం రాష్ట్రంలోనూ, ఉత్తర ప్రదేశ్‌లోనూ కూడా చేనేత సహకార సంఘాలు చక్కగా పనిచేస్తున్నాయి.

ఎమ్మిగనూరు ఫ్యాక్టరీ ఆదర్శప్రాయం

చేనేత సహకార సంఘాలు సభ్యులకు పరపతి సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. సభ్యులు, సంఘాలకు అందజేసే సరుకు రిజ్యా వారికిచ్చే వేతనపు పద్దులో కొంత భాగం ముందుగా అడ్వాన్సు చేస్తారు. ఇందువల్ల చేనేత వారువారికి కావలసిన ముడి సరుకు సులభంగా దొరుకుతుంది.

ఈ సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్‌లోని, ఎమ్మిగనూరు సంఘం అక్కడ పనిచేస్తున్న చేనేత కార్మికులకు ఒక పథకం అమలు జరిపింది. దేశంలోవున్న యితర సుస్థిరమైన యిలాటి చేనేత సహకార సంఘాలు ఎమ్మిగనూరు సంఘపు ఆదర్శాన్ని పురస్కరించుకొని వసతి పథకాలు అమలు జరప బోతున్నాయి.

ప్రాథమిక సహకార సంఘాలు, ముడి పదార్థాలు, పనిముట్లు కొని సరఫరా గాని, అప్పుగాగాని, పనివారికి వస్తైనేస్తాయి. ఈ ప్రాథమిక సంఘాలు యిందు నిమిత్తము కావలసిన డబ్బు చేత పనివారి నుంచిన్నీ, యితరుల నుంచిన్నీ, వాటాలుగానూ, డిపాజిట్లుగానూ, మరేదో రూపంలోనో సంపాదిస్తాయి. తయారు చేయించిన వస్త్రాన్ని అమ్మించి ఈ రీత్యా వీరికి సహాయపడతాయి. ఈ ప్రాథమిక సంఘాల వల్ల ముఖ్యంగా ఉత్పత్తి దారులకి మాత్రమే లాభం. ఈ సంఘాల మేనేజిమెంటేమి రాష్ట్ర చేనేత సహకార సంఘాల మేనేజిమెంటేమి, నేత పనివారి చేతుల్లోనే వుంటుంది. ప్రాథమిక సంఘాలకు డబ్బు జిల్లా సహకార బ్యాంకుల నుంచీ సెంట్రలు బ్యాంకు నుంచీ, లభిస్తోంది రిజర్వు బ్యాంకు కూడా అప్పు యిస్తుంది.

ఈ సహకారోద్యమం వల్ల పనివారికి మధ్య రకపు మనుష్యుల పెడదోవ పోతోంది. ముడి పదార్థాలు అందుతున్నాయి. సరుకు విడుదలవుతోంది. ఈ లాభమంతా డబ్బు రీత్యా లెక్కించడం సాధ్యం కాదు, చేనేత పరిశ్రమ సహకారం శ్రీరామరక్ష వంటిదని అందరూ అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం సెస్సు నిధినుంచి యిస్తున్న గ్రాంటు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు శక్తివంచన లేకుండా యీ విషయంలో ఉపయోగిస్తున్నాయి.

పశ్చిమ బెంగాల్‌కు తొలిసారి మిగులు బడ్జెటు

కలకత్తా, ఫిబ్రవరి 11

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి ముఖ్య మంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నేడు సమర్పించిన బడ్జెటులో మొత్తం మీద 48 లక్షల రూపాయలు మిగులు చూపించబడింది.

దేశ విభజన అనంతరం పశ్చిమ బెంగాల్ బడ్జెటులో ఇంతకు ముందెన్నడూ మిగులు చూపబడ లేదు. ఈసారికూడా రెవెన్యూ పద్దులో 3.52 కోట్ల రూపాయల లోటు ఉన్నది. అయిన్నప్పటికీ మొత్తం మీద మిగులు చూపబడింది కొత్త పన్నుల ప్రతిపాదనలేవీ చూపబడలేదు. రెవెన్యూ పద్దుల క్రిందకు ఆఫ్రికా సంఘటిత మండలి సమావేశానికి ఇతర ఆదాయాల ద్వారా ఈ ములో ఇండియా ప్రతినిధి శ్రీమతి లోటు భర్తీ చేయబడింది. (రామేశ్వరీ నెహ్రూ) అన్నారు.

చేనేత పరిశ్రమలో ఆధునిక పరికరాలు - కొత్త సమూనాలు

పూర్వకాలంలో మన దేశంలో మిల్లు నూలు లేనప్పుడు చేనేత పరిశ్రమకు కావలసిన నూలంతా వడుకు రాట్నముల ద్వారానే వుత్పత్తి అవుతుండేది వడుకు పరిశ్రమ రైతులకు ప్రధానమైన ఉపవృత్తిగా వుండేది. చేనేత పరిశ్రమకు కావలసిన నూలంతా ప్రధానంగా రైతుకుటుంబాలనుంచే లభిస్తుండేది. ఆ రోజుల్లో వడుకునూలు కండెల రూపంగానూ, వారల రూపంగానూ వుండేది. చేతిమగ్గాలద్వారా చేతితో నాడి వేస్తూ, చేనేత పారిశ్రామికులు వస్త్రనిర్మాణం చేస్తూ వుండేవారు వడుకు నూలును పంచెలమీద కుచ్చు వెలుస్తూ ఉండేవారు. వారలుగా ఉన్న నూలును వెలిసేటప్పుడు వారలను

శ్రీ అక్కల కోటయ్య

(గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు)

రెండు కర్రలు భూమిలో నాటి బిగించి వెలుస్తూ వుండేవారు. పడుగు కూడా మొదటిరోజులో కావలసిన పొడవుకు భూమిమీద కర్రలు పాతి దానిచుట్టూ తిరుగుతూ పోసేవారు. కొంతకాలంచే ఆసు ప్రచారంలోకి వచ్చింది. పంచెలపై వెలిసినసూలుచేఆసుపైకావలసినంతవరకు పోసుకొనే వారు. ఆ పడుగులపై గంజి పెట్టిపరిచేసి చేతి మగ్గముపైనే నేచేవారు మరనూలు వచ్చిన తరువాత చిలవలు వెలిసే బండి ప్రచారంలోకి వచ్చింది. దానితోపాటు బండి తిరగటానికి బండి ముద్ద కూడా ప్రచారంలోకి వచ్చింది

18 వ శతాబ్దంలో యూరప్‌లో మరమగ్గం కనిపెట్టటంతో చేనేత పరిశ్రమలో పెద్ద మార్పు వచ్చింది. నాడి చేతితో విసిరే బదులు కుచ్చులాగి నాడి విసరటం వల్ల చేనేత పరిశ్రమలో వేగం వచ్చింది. మర మగ్గం క్రమంగా భారత దేశంలో కూడా ప్రవేశించింది. ఈ శతాబ్దం ఆరంభ కాలంలో సర్ పి. టి. త్యాగరాయ చెట్టిగారు మర మగ్గానికి వసతి కల్పించేందుకు ఒక పథకం అమలు జరిపింది. దేశంలోవున్న యితర సుస్థిరమైన యిలాటి చేనేత సహకార సంఘాలు ఎమ్మిగనూరు సంఘపు ఆదర్శాన్ని పురస్కరించుకొని వసతి పథకాలు అమలు జరప బోతున్నాయి.

ప్రాథమిక సహకార సంఘాలు, ముడి పదార్థాలు, పనిముట్లు కొని సరఫరా గాని, అప్పుగాగాని, పనివారికి వస్తైనేస్తాయి. ఈ ప్రాథమిక సంఘాలు యిందు నిమిత్తము కావలసిన డబ్బు చేత పనివారి నుంచిన్నీ, యితరుల నుంచిన్నీ, వాటాలుగానూ, డిపాజిట్లుగానూ, మరేదో రూపంలోనో సంపాదిస్తాయి. తయారు చేయించిన వస్త్రాన్ని అమ్మించి ఈ రీత్యా వీరికి సహాయపడతాయి. ఈ ప్రాథమిక సంఘాల వల్ల ముఖ్యంగా ఉత్పత్తి దారులకి మాత్రమే లాభం. ఈ సంఘాల మేనేజిమెంటేమి రాష్ట్ర చేనేత సహకార సంఘాల మేనేజిమెంటేమి, నేత పనివారి చేతుల్లోనే వుంటుంది. ప్రాథమిక సంఘాలకు డబ్బు జిల్లా సహకార బ్యాంకుల నుంచీ సెంట్రలు బ్యాంకు నుంచీ, లభిస్తోంది రిజర్వు బ్యాంకు కూడా అప్పు యిస్తుంది.

ఈ సహకారోద్యమం వల్ల పనివారికి మధ్య రకపు మనుష్యుల పెడదోవ పోతోంది. ముడి పదార్థాలు అందుతున్నాయి. సరుకు విడుదలవుతోంది. ఈ లాభమంతా డబ్బు రీత్యా లెక్కించడం సాధ్యం కాదు, చేనేత పరిశ్రమ సహకారం శ్రీరామరక్ష వంటిదని అందరూ అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం సెస్సు నిధినుంచి యిస్తున్న గ్రాంటు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు శక్తివంచన లేకుండా యీ విషయంలో ఉపయోగిస్తున్నాయి.

డల్లెస్ స్థానంలో మరొకరి నియామకం

వైట్‌హౌస్ ప్రతినిధిచే ఊహాగానాల ఖండన

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 11

విదేశాంగ కార్యదర్శి జాన్ ఫాస్టర్ డల్లెస్ స్థానంలో మరొకరిని నియమించే విషయమై అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ రిపబ్లికన్ పార్టీ నాయకులతో సంప్రదింపులు ప్రారంభించారన్న వార్తలను వైట్‌హౌస్ ప్రతినిధి నేడు తీవ్రంగా ఖండించారు.

ఆసియా, ఆఫ్రికా మహిళా సభకు సన్నాహాలు

కైరో, ఫిబ్రవరి 12

ఆసియ, ఆఫ్రికా మహిళాసభ జరపటానికి (ఈ సంవత్సరాంతంలో) సన్నాహాలు సాగుతున్నాయని నిన్నటిదినం ఇక్కడ సమావేశమయిన ఆసియ, ఆఫ్రికా సంఘటిత మండలి సభావేశములో ఇండియా ప్రతినిధి శ్రీమతి (రామేశ్వరీ నెహ్రూ) అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత పరిశ్రమ

ఆంధ్రప్రదేశ్‌లోవ్యవసాయంతర్వాత చేనేత పరిశ్రమే అన్ని కుటీరపరిశ్రమల కంటె పెద్దది. అధిక సంఖ్యాకులకు ఈపరిశ్రమ ఉపాధికల్పిస్తున్నది. రాష్ట్రంలోని వివిధ కేంద్రాలలో పత్తి, పట్టు, ఉన్ని నుంచి చేనేత వస్త్రాలను తయారు చేస్తున్నారు.

1958 సెప్టెంబర్ ఆఖరు వరకు పత్తి చేనేత వస్త్రాల రంగంలోని 418,204 మగ్గాలలో నూ 253,388 మగ్గాలూ పట్టు చేనేత వస్త్రాల రంగంలోని 5190 మగ్గాలలోనూ 1366 మగ్గాలు, ఉన్ని చేనేతవస్త్రాల రంగంలోని 154,23 మగ్గాలలోనూ 108.07 మగ్గాలు సహకారవ్యవస్థ క్రిందకు తీసుకురాబడ్డాయి పై మూడు రంగాలలోనూ గల సహకార సంఘాల మొత్తం సంఖ్య 631.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రెండు

రచన:

శ్రీ ఎం. పి. మదార్,

కీలక సహకార సంస్థలు ఆంధ్ర ప్రాంతానికీ, తెలంగాణా ప్రాంతానికీ వేర్వేరుగా వున్నాయి. వీటికి తోడు హైదరాబాదులోని ఉన్ని చేనేత పారిశ్రామికులకు మరొక కీలక సహకార సంఘం పని చేస్తున్నది.

చేనేత పరిశ్రమ రాష్ట్రమంతా వ్యాపించి వున్నప్పటికీ, ముఖ్యంగా ఆరు జిల్లాలలో కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలలో బాగా స్థిరపడింది.

ముతక దుప్పట్లదగ్గర నుంచి అతిసన్న రకం చీరెలు, ధోవతులు వరకూ రకరకాల చేనేత వస్త్రాలు ఈ రాష్ట్రంలో తయారౌతున్నాయి. సిద్ధిపేట, నారాయణపేటలలో తయారయ్యే అతి సన్న రకం చీరెలు, రాష్ట్రం వెలుపలా, లోపలా విశేషఖ్యాతి నార్జించాయి.

ఈ రాష్ట్రంలో పట్టు, నకిలీ పట్టులో తయారయ్యే హిమ్రూ, మష్రూ, లనే ప్రత్యేక రకాల వస్త్రాలు, సంగారెడ్డి, ఆర్మూర్‌లలో తయారయ్యే రుమాళ్ళు ముఖ్యంగా పేర్కొనదగినవి. మంగళగిరిలో తయారయ్యే పోలీసువారి తల పాగాలకు వుపయోగించే వస్త్రం మరొక ప్రఖ్యాతమైన రకం. ఇప్పటివరకూ 50,860 మంది చేనేత పారిశ్రామికులు సహకార రంగం క్రిందకు తీసుకురాబడ్డారు. తెలంగాణాలోని నూలు పంపిణీ కేంద్రాలన్నింటినీ ఉత్పత్తి-విక్రయ కేంద్రాలుగా మార్చివేశారు. మంగళగిరిలో ఒక పరిశోధనా సంస్థను నెలకొల్పడానికి భారత ప్రభుత్వం గ్రాంటు మంజూరు చేసింది. సెస్సు నిధినుంచి యిచ్చిన ధనంతో రాష్ట్రంలో 57 అద్దకం కేంద్రాలను నెలకొల్పారు

మంగళగిరిలో నిర్మాణంలో ఉన్న వస్త్రాలను మరుపురాకుండా చేసే వస్త్రాల ఉత్పత్తి పరిశ్రమను ప్రోత్సహించడానికి విశేషంగా తోడ్పడగలదు

చేనేత పారిశ్రామికులకు నూలు కొరతను తీర్చడానికి 1951 లో గుంటకల్లులో ఒక నూలు ఉత్పత్తి మిల్లును నెలకొల్పారు. ఆ ఫ్యాక్టరీలో నూలు వడికే కదుళ్ళు 11,024 వున్నాయి. ఈ ఫ్యాక్టరీ 20, 26 నంబర్ల నూలు నెలకు 700 బేళ్ళ దాకా వుత్పత్తి చేస్తున్నది. ఈ నూలు అంతా ఆంధ్రాకేంద్ర సహకార సంఘం ద్వారా ప్రాథమిక చేనేత పారిశ్రామికుల సహకార సంఘాలకు సరఫరా అౌతోంది. మిల్లులలో కదుళ్ళ సంఖ్యను పెంచడానికి భారత ప్రభుత్వం 10 లక్షల రూపాయల ఋణాన్ని మంజూరు చేసింది.

హైదరాబాద్ చేనేత పారిశ్రామికుల సహకార సంఘం అక్కడే ఒకనూలు, నేత మిల్లును ఖరీదు చేశారు దానిని సహకార ప్రాతిపదికపై నడుపనున్నారు. ఆ మిల్లు రిజిస్టరు చేశారు. దానికి నేత కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ అని పేరు పెట్టారు. దాని వాటా మూలధనంలో ప్రభుత్వం వాటాక్రింద భారత ప్రభుత్వం 10

చేనేత పరిశ్రమకు ప్రభుత్వ రక్షణ, ప్రజల ప్రోత్సాహం అవసరం

రచన:
శ్రీ మాచాని సోమప్ప
అధ్యక్షుడు:
అఖిలభారత చేనేత విక్రయ సహకార సంఘం

నేటికీ, ఈ దేశంలో వ్యవసాయం తర్వాత చెప్పుకోదగిన పెద్ద కుటీర పరిశ్రమ ఇదే. గ్రామ సీమలలో ఈ పరిశ్రమవల్ల 2 కోట్ల మంది జనాభాకు వృత్తి లభిస్తోంది. దేశప్రజకు అవసరమయిన బట్టలలో మూడో వంతు ఇది ఉత్పత్తి చేస్తోంది. భారతదేశంయొక్క గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఇది ప్రముఖ పాత్ర వహిస్తున్నది. "సెస్సు నిధిని" సృష్టించి తద్వారా చేనేత పరిశ్రమను పునరుద్ధరించాలని ప్రభుత్వం 1953 ప్రారంభంలో సంకల్పించింది. కాని 1954 కుగాని నిధిక్రింద పథకాలను అమలు జరపటానికి తగు యంత్రాంగం ఏర్పాటు కాలేదు. మన జాతీయ ప్రభుత్వం ధర్మమా అని ఈ నిధి క్రింద అనేక ఉపయోగకరమైన పథకాలను ప్రారంభించి చేనేత పరిశ్రమను సర్వవిధాలా ఆదుకుంటున్నారు.

చేనేత పనివారిలో నూటికి 40 మందికి సహకార సంఘాలలో సంఘటిత పరచడం జరిగింది. చేనేత పరిశ్రమను పునరుద్ధరించే కార్యక్రమం శరవేగంతో ముందుకు సాగిపోతోంది. ఈ సంధి సమయంలో సెస్సు నిధిని తగ్గించినా, పరిశ్రమకు చేస్తున్న యితర సహాయాన్ని పరిమితం చేసినా, ఇంత వరకు జరిగిన మేలంతా తుడిచి పెట్టుకు పోవడమే గాక మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉంది.

ఉపాధి కల్పతరువు

దేశం సర్వతోముఖంగా ఆర్థికాభివృద్ధి సాధించాలంటే, ప్రాథమిక పరిశ్రమలను, భారీ పరిశ్రమలను విరివిగా స్థాపించవలసిందే. అందులో సందేహం లేదు. కాని చేతి పరిశ్రమలు, గృహ పరిశ్రమలు వీటివల్ల దెబ్బతినకూడదు. జనపదాలు లెక్కకు మిక్కిలిగా ఉండి, నిరుద్యోగంతో విసిగి వేసారుతున్న మనదేశంలో, వేలాది మందికి జీవనోపాధి చూపించగల చేతి పరిశ్రమలకు, గృహ పరిశ్రమలకు ఎనలేని ప్రాముఖ్యం ఉందని వేరే చెప్పనవసరం లేదు. ఈ పరిశ్రమలకు ప్రత్యేకించి విదేశీ ద్రవ్యం ఏమీ అక్కర లేదు. పైగా, యీ పరిశ్రమలే ఎంతో విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించ గలవు.

ఉద్యోగకల్పతరువులనదగిన యీ చేతి పరిశ్రమలను దెబ్బతీసి, వాటిస్థానే యితర పరిశ్రమలను పెంపొందించడం, ప్రగతి అనిపించుకోదు. చేతి పరిశ్రమలు, గృహ పరిశ్రమలలో ముఖ్యంగా చెప్పుకోదగినవి చేనేత పరిశ్రమ, ఖాదీగ్రామ పరిశ్రమలు, చేతివృత్తులు. ఇవి ప్రభుత్వం నెలకొల్పిన ఆయా బోర్డుల మార్గదర్శకత్వంలో చెప్పుకోతగ్గ అభివృద్ధిని సాధించాయి. ఈ అభివృద్ధిని ఇప్పుడు నిరోధించడం అనుచిత చర్యే కాగలదు. "పెట్టవలసిన పెట్టుబడి దృష్ట్యాచూస్తే భారీ పరిశ్రమలకంటే, చేతి పరిశ్రమలూ, గృహ పరిశ్రమలే అనేక రెట్లు ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పిస్తాయనడం నిర్వివాదం. నిరుద్యోగంతో తలక్రిందులౌతూ, జనాభా శామరతంపరగా పెరిగి పోతున్న మన దేశంలో జీవనోపాధులు కల్పించడం ఎంత అవసరమో వివరించడం అనవసరం.

పరిశ్రమలు యాంత్రికమై, స్వయంచోదితమైన కొద్దీ ఉద్యోగాలు తగిపోతాయి. అందువల్ల కొత్త ఉద్యోగావకాశాలు కల్పించడం మరింత అవసరమౌతుంది. ఈ దేశంలో ఎక్కువ మంది పల్లెల్లోనే నివసిస్తున్నారు. వారికి ఉచితమైన జీవన ప్రమాణం, భద్రత కల్పించడం న్యాయం అనిపించుకుంటుంది. పెద్ద పరిశ్రమలవల్ల లాభం పొందే వారు కొందరుంటారనేమాట నిజమే అయినా, గ్రామాలలో కనీసావసరాలుకూడా గడవక కష్టాల పాలౌతున్న కోట్లాది జనంతో పోలిస్తే వారి సంఖ్య బహు స్వల్పం. అందువల్ల మూడో ప్రణాళికలో చేతిపరిశ్రమలకు, గృహ పరిశ్రమలకు ఇప్పటికన్నా ఇబ్బడి ముబ్బడిగా డబ్బు కేటాయించడం అవసరం.

రిబేటు

చేనేత పనివారికి నూలు ఏ ధరకు దొరుకుతుందో అంతకంటే చాలా తక్కువ ధరకు మిల్లులకు లభ్యం కావాలి. ఈ వ్యత్యాసాన్ని తొలగించడానికే చేనేత వస్త్రాల అమ్మకంపై రిబేటు అంటూ ప్రారంభించబడింది. 1956వ సంవత్సరం చివరలో మిల్లు గుడ్డలపై ఎక్సైజ్ సుంకాలు విధించి వాటిని క్రమంగా పెంచుతూ వచ్చారు. నూలు ధరల్లో వ్యత్యాసాన్ని తొలగించడమే రిబేటును మంజూరు చేయడంలో ఉద్దేశం గనుక, మిల్లుబట్టలపై ఎక్సైజ్ సుంకాన్ని పెంచడంతోపాటు క్రమంగా రిబేటును తగ్గించడానికి 1957లో చేనేత మండలి సమావేశంలో, చేనేత పరిశ్రమ ప్రతినిధులు అంగీకరించారు.

కాని 1957వ సంవత్సరాంతంలోను, 1958వ సంవత్సరంలోను మిల్లు బట్టలపై ఎక్సైజ్ సుంకాలు తగ్గించారు. దీనితో రిబేటును ప్రవేశపెట్టక పూర్వం చేనేత పరిశ్రమ పరిస్థితి ఎలా ఉండేదో మళ్ళీ అలాటి పరిస్థితే సిద్ధమైంది. ఏమైనా చేనేత పరిశ్రమ రిబేటుకోసం కలకాలం పార్లమెంటు లాడ దలచుకోలేదు. చేనేత

(మిగతా 4వ పేజీలో)

యువతీ యువకుల అభిరుచులకు తగినట్టు ఆకర్షణీయమైన కొత్త కొత్త డిజైనులను రూపొందించటానికి ప్రత్యేక కృషి జరుగుతున్నది. పై చిత్రంలో సొగసైన కొత్త డిజైన్లలో కొన్ని చేనేత చీరలను చూడవచ్చును.

ఉత్పత్తి వ్యయం తగ్గితేనే పరిశ్రమకు సుస్థిరత్వం

శ్రీ ఆర్.కె. కాంచన్

ఆధునిక పద్ధతులను అవలంబించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొన్నప్పుడే చేనేత పారిశ్రామికులు పోటీని తట్టుకొని, తమ కాళ్ళపై తాము నిలబడగల సామర్థ్యాన్ని సాధించగలుగుతారని రచయిత ఈ వ్యాసంలో వివరించారు.

యుగయుగాలుగా అందానికీ, నమూనాలు తయారు చేయడం, సాధన సామగ్రి పనిముట్లు, నేతలో కొత్త విధానాలు అత్యంత ప్రధానమయినవి.

కొత్త పద్ధతులు

చేనేత పారిశ్రామికుడు నూలును ఈ నాటికీ పాతకాలపు నాటు, మోటు పద్ధతుల్లోనే తయారు చేసుకుంటున్నారు. ఈ సందర్భంలో అఖిల భారత చేనేత బోర్డు అధ్యర్యాన వారణాసిలోని పరిశోధక సంస్థ ఉపయోగకరములైన కొన్ని కొత్త పద్ధతులను, పరికరాలను రూపొందించింది. వీటిలో ముఖ్యమయినవి కొత్తరకం చరఖా, త్వరితగతిని పని చేసే నేలపు పేక యంత్రమూ, గుడ్డను చుట్టచుట్టే యంత్రమూ చెప్ప దగినవి.

ఈ కొత్త పరికరాలను నెలకొల్పడం కోసం సెస్సు నిధి నుంచి అఖిల భారత చేనేత బోర్డు ధన సహాయం మంజూరు చేస్తున్నది. ఈ కొత్త పరికరాలన్నీ వినియోగించడంవల్ల చేనేత పారిశ్రామికునకు ఎంతో కాలమూ, శ్రమా కలిసి వస్తున్నది.

కొంతవరకు స్వయం చోదితములైన మగ్గాలను ఉపయోగించి నేసిన బట్ట, మరమగ్గాల మీద నేసిన దానితో అన్నివిధాలా సమతుల్యంగానే ఉంటోంది. మామూలుగా అసు, కండెలతో పని చేసే మేలిరకం మగ్గం మీద కన్నా, యీ కొత్తరకం మగ్గంతో రెట్టింపు నేత నేయడానికి వీలున్నది. ఈ కొత్తరకం మగ్గాలకు మేలిరకం నేత యంత్రాలకు వుండే ప్రత్యేక సౌకర్యాలన్నీ ఉండడమే గాకుండా వాటిని నడపడం, ఉపయోగించడం ఎంతో తేలిక. సామాన్య చేనేత కార్మికుడు సైతం కొలది రోజుల అభ్యాసంతో వీటిని నడపడంలో నైపుణ్యం సంపాదించగలడు.

ఈ సందర్భంలో మామూలు మగ్గాల స్థానే కొంతవరకు స్వయం చోదితము

(మిగతా 4వ పేజీలో)

రిబేటు సౌకర్యం తాత్కాలిక ఉపశాంతి మాత్రమే

చేనేత పరిశ్రమ శాశ్వత రక్షణకు కొన్ని సూచనలు

శ్రీ కాశిన బసవరాజు
అధ్యక్షుడు:
ఆంధ్ర చేనేత కాంగ్రెస్

వారి అభిమానానికి పాత్ర మయ్యేటట్టు చూడటం, మార్కెటులో మిల్లు బట్టల పోటీకి, చేనేత వస్త్రాలు నిలబడేటట్లు చూడటం, చేనేత వారి మజూరీలు పడిపోకుండా కాపాడటం, చేనేత వస్త్రాలు మరింతగా విడుదల చేయటం ద్వారా చేనేత పారిశ్రామికులకు మరింత పని కల్పించటం- యిని రిబేటు ఆశయాలలోని ముఖ్యాంశాలుగా ఉన్నవి.

అసలీ రిబేటు భావం ఎలా ఉద్భవించిందో తెలుసుకుందాం. కంపోజిట్ మిల్లులు ఒక విభాగంలో తయారైన నూలును మరో విభాగంలో బట్టగా తయారు చేస్తున్నవి. అదే నూలు చేనేత పారిశ్రామికునకు అందేవరకీ, అనివార్యమైన వివిధ కారణాల చేత నూటికి ఇరవైయైదు వంతుల ధర పెరుగుతున్నది. చేనేత మిల్లు బట్టల పోటీలో ప్రధానమైన కీలకం ఇక్కడే వున్నది. ఈ ధరల వ్యత్యాసాన్ని నివారిస్తేనే తప్ప చేనేత పరిశ్రమ మిల్లు బట్టల పోటీని యెదుర్కొనలేదు. కాంపోజిట్ మిల్లులు వుపయోగించే నూలు పై ఎక్సైజ్‌డ్యూటీ విధించటం ద్వారా కానీ, చేనేత పారిశ్రామికులకు ధరలు తగ్గించి నూలు సరఫరా చేయటం ద్వారా కానీ, లేక చేనేత పారిశ్రామికులు అదనంగా భరించవలసిన (నూటికి యిరవైయైదు వంతుల) ధరను ముందరా యివ్వటం ద్వారా కానీ, యీ తేడాను నివారించ వలసిందిగా నాదాపు 20 సంవత్సరాల నుంచి మనం ఆందోళన చేస్తున్నాం. ఆలిండియా హోండులూము బోర్డు యీ కోర్కెను మరొక విధంగా తీర్చటానికి నిర్ణయించింది. చేనేత వస్త్రాల అమ్మకంపై ముందరా యివ్వటానికి నిర్ణయించింది, దీనినే రిబేటు అన్నారు. ఈ నిర్ణయం 1952 సంవత్సరంలో జరిగింది. అప్పుడు మద్రాసు రాష్ట్రం అవిభక్తంగా వుంది. శ్రీ మాన్ రాజగోపాలాచారిగారు ముఖ్య మంత్రిగా వున్నారు. చేనేత వస్త్రాల అమ్మకంపై రిబేటు యిచ్చే పద్ధతిని మనం నమ్మించలేదు. దీనికి ప్రత్యామ్నాయంగా చేనేత పారిశ్రామికులు వుపయోగించే నూలుపై రిబేటు యివ్వాలని మనం సూచించాం. ఈ సూచనలను అప్పటి మద్రాసు ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి పంపించింది. వస్త్ర విక్రయంపై రిబేటు యిచ్చే విధానం పలువిధాల దుర్వినియోగానికి దారి తీస్తుందనీ, రిబేటులో ఎక్కువ భాగం చేనేత పారిశ్రామికునకు అందక పోవచ్చునని, నేసిన నూలుపై రిబేటు యిచ్చినట్లయితే యీ లోపాలకు అవకాశం లేకపోవటమే కాక రిబేటు సహాయం సరాసరి చేనేత పారిశ్రామికుని చేతికి అందుతుందనీ ఆనాడు మనం వాదించాం. ఐతే అఖిల భారత చేనేత బోర్డు యీ వాదాన్ని అంగీకరించక ప్రతి వాదాన్ని లేవతీసింది. ఆనాటి చేనేత పరిశ్రమ పరిస్థితులు కూడా అందుకు తోడ్పడ్డాయి. చేనేత వస్త్రాలు విడుదల కాక దేశమంతటా

(మిగతా 4వ పేజీలో)

6వ అఖిలభారత చేనేత సప్తాహం

1959 ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు

: గుర్తుంచు కొనండి :

'హైకో'— చేనేత పరిశ్రమలో ప్రఖ్యాతి గాంచిన పేరు

'హైకో'— ప్రతి వారిని ఆకర్షించే అందానికి, దీర్ఘకాలం మన్నికకు ప్రసిద్ధి గాంచినది

'హైకో'— నాణ్యతకు, ప్రత్యేకతకు పెట్టింది పేరు

'హైకో'— నిత్య వాడకానికి అనువైన ఈ అద్భుత వస్త్రాలు నిపుణులైన తెలంగాణా చేనేత పారిశ్రామికుల అపురూప కళా సృష్టి

చేనేత వారోత్సవ సందర్భంగా ప్రత్యేక తగ్గింపు

మధ్యగా ఎవరూ కూడా లాభాలు తీసుకోకుండా సమంజసమైన ధరలకు

అమ్ముబడును

హైదరాబాద్ చేనేత కేంద్ర సహకార సంఘం లిమిటెడ్

నారాయణగూడ తంతి: "WEAVERS" ఫోన్: 3017 హైదరాబాద్

వారితో సంప్రదించండి

—గమనిక—

ఇక్కడికి వచ్చే ప్రతిపైసా, చేనేత గృహ పారిశ్రామికులకు చెందుతుంది

చేనేత పరిశ్రమకు రక్షణ

(శివ పేతేతరువాయి)

వస్త్రాలకు సురక్షితమైన మార్కెట్లు ఏర్పాటు చేయగానే రిబేటును స్వచ్ఛందంగా వదులుకోవడానికి అది సిద్ధంగా ఉంది.

సురక్షితమైన మార్కెట్లు

భారత దేశపు చేనేత వస్త్రాలకు పాకిస్తాన్, బర్మా, ఇండోనేషియాలలో చిరకాలం నుంచి గిరాకీ ఉంటుంది. కాని దేశవాళీ చేనేత పరిశ్రమలను పెంపొందించడం కోసం భారతీయ చేనేత వస్త్రాల దిగుమతిపై ఆంక్ష విధించడంతో, ఈ మార్కెట్లను భారతదేశం కోల్పోవలసి వచ్చింది. చేనేత వస్త్రాల దిగుమతిపై క్రమంగా నిషేధాలు పెంచి నిషేధం కూడా పై దేశాల అడుగుజాడలను అనుసరిస్తోంది. ఫలితంగా చేనేత పరిశ్రమ స్వదేశానికే పరిమితం కావలసి వచ్చింది. చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించి దేశంలో సుస్థిరమైన మార్కెటుకల్పించవలసి ఉంటుంది.

చేనేత పరిశ్రమకు చేస్తున్న ముఖ్యమైన సహాయం ఒకటి ఏమిటంటే, ఏటా చేనేత సప్తాహంజరపడం. చేనేతపరిశ్రమకు దేశంలోగల ప్రాముఖ్యాన్ని, అది నిర్వహించే పాత్రను ప్రజలకు వివరించి చెప్పడానికి యీ సప్తాహం ఎంతో ఉపయోగపడుతున్నది. ఈ సప్తాహాలలో మన జాతీయ నాయకులు పాల్గొనడం, చేనేత వస్త్రాలను విరివిగా కొనవలసిందిగా విజ్ఞప్తులు చేయడం వగైరా తతంగాలవల్ల, చేనేత పరిశ్రమకు ఎంతో చేయూత లభిస్తున్నది. ప్రభుత్వం ఏం సహాయం చేసినా చేయకపోయినా, చేనేత పరిశ్రమ భవిష్యత్తు నిజంగా ప్రజల ఆదరాభిమానాల పైనే ఆధారపడి ఉంటుందనేది రూఢి. అందరి అభిరుచులకు, అందరి తాహతుకు, తగిన వివిధరకాల వస్త్రాలను చేనేత పరిశ్రమ ఉత్పత్తి చేస్తోంది. చేనేత వస్త్రాలు సున్నితమైనవి, మన్నికగలవి, చౌకలో లభిస్తాయి. చేనేత వస్త్రాలపై మక్కువ పెంచుకుని చేనేత పరిశ్రమను ఆదరించి పోషించ వలసిందిగా యీ సందర్భంలో నేను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మార్కెటు పరిస్థితుల్ని గమనించి తగు రకాల వస్త్రాలను ఉత్పత్తిచేస్తూ, ఎట్టి పరిస్థితులలోనైనా సరే ప్రమాణాలను నిలబెట్ట వలసిందిగా నా తోటి చేనేత పారిశ్రామికులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

సికింద్రాబాద్ జిల్లా సోషలిస్టుల ఉరేగింపు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 12

ప్రభుత్వం, ఆహార ధాన్యం ధరల పెరుగుదలను అరికట్టజాలనందుకు, నిరుద్యోగ సమస్యను పరిష్కరించనందుకు ఆక్షేపణగా సికింద్రాబాద్ జిల్లా సోషలిస్టుపార్టీ ఈ రోజు సాయంత్రం నాలుగు గంటలకు ఒక ఊరేగింపు జరిపింది.

మద్రాసు, ఫిబ్రవరి 11

ఒక్కడికి 8 మైళ్ళ దూరంలో 2.5 కోట్ల ఖర్చుతో నిర్మించబడిన ఒక రబ్బరు ఫ్యాక్టరీకి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభోత్సవం చేస్తారు.

సోదర సోదరీ మణులారా!

ఈ వారం లేక ఏ వారంలో నైనా

అన్ని సందర్భాలలోను — అన్ని అవసరాలకు

నాణ్యమైన రకరకాల చేనేత వస్త్రాలకు గాను

గుర్తుంచుకోండి !....

ఆంధ్రహ్యాండ్ లూమ్ సెంటర్

నాంపల్లి రైల్వే స్టేషన్ ఎదుట, హైదరాబాద్.

గమనిక: రూపాయికి 12 నయాపైసలు ప్రత్యేక రిబేటు

(Jamsheed)

ఉత్పత్తి వ్యయం

(శివ పేతేతరువాయి)

లైన యీ కొత్త రకం మగ్గాలను క్రమంగా ప్రవేశపెట్టాలని కనుంగో కమిటీ చేసిన విధి ఘోర్సులను అమలు జరపడానికి అఖిలభారత చేనేత - బోర్డు ధన సహాయం చేస్తున్నది

బట్టను అందంగా, ఆకర్షణీయంగా తయారు చేయడానికి చేనేత పారిశ్రామికుడు చాలా మోటురకం పద్ధతులను అనమగ్గపు పద్ధతులను అనుసరించడం వల్ల ఉత్పత్తి ధర పెరిగిపోవడం తటస్థిస్తోంది. ఈ పరిస్థితులలో బట్టలను అందంగా, ఆకర్షణీయంగా, తేలికగా, చౌకగా నేయడానికి తోడ్పడగల ఆధునిక పరికరాలను నెలకొల్పడానికి సెస్సు నిధి నుంచి పెక్కు చేనేత కేంద్రాలకు ధన సహాయం చేయబడుతుంది. పైన పేర్కొన్న ప్రధాన పరికరాలతోబాటు పీత్వరత్వరగా, సమర్థంగా, సులభంగా జరగడానికి అవసరమయిన ఇతర భాగాలు సహితం కొత్తరకంవి వాడుకలోకి తీసుకురాబడినవి.

నమూనా కేంద్రాలు

చేనేత పరిశ్రమ పెక్కుమందికి వంశపారంపర్యమయిన వృత్తి. వీరందరికి ఈ నాటి వినియోగదారుల అభిరుచులు అంతగా తెలియకపోవటం ఒక ప్రధాన సమస్యగా పరిణమించింది. అందుచేత, బొంబాయి, మద్రాసు, బెనారస్, కలకత్తా నమూనా కేంద్రాలు, కాంచీపురం, సూరత్, చందేరీలలో ఉపకేంద్రాలను నెలకొల్పడానికి అఖిల భారత చేనేత బోర్డు నిశ్చయించింది. బొంబాయి, మద్రాసు, బెనారస్‌లలో కేంద్రాలూ, కాంచీపురంలోని ఉప కేంద్రం అప్పుడే పని ప్రారంభించాయి. ఈ కేంద్రాలలో జరిగే పని ముఖ్యంగా రెండు విధాలయింది. ఒకటి ఒక కేంద్రం యొక్క ప్రత్యేక సాంప్రదాయాల కనుగుణంగా పాత నమూనాల నుంచి కొత్త నమూనాలను తయారు చేయడం, రెండు, సాంప్రదాయాలేవీ లేనిచోట యిప్పుడున్న నమూనాల నుంచే కొత్తరకంవి రూపొందించడం.

మనదేశంలో వస్తు ప్రదర్శన శాలలు గ్రంథాలయాల్లోని వాస్తు శిల్పాలలో కళాత్మక నమూనాలను తయారు చేయడానికి ఆధార భూతమైనవి ఎన్నో వున్నాయి. ఈ కేంద్రాలలో పని చేస్తూండే ఫొటో గ్రాఫర్లు అన్ని చోట్ల నుంచీ యిందుకవసరమైన సమాచారాన్ని, నమూనాలను సేకరిస్తూఉంటారు. పరిశోధనానుభవంగల నమూనాల

(మిగతా 5 వ పేజీలో)

రిబేటు సౌకర్యం

(శివ పేతేతరువాయి)

కుప్పలిప్పలుగాపడి వున్నాయి. చేనేత పారిశ్రామికులు అన్న మోగా మంద్రాలని అల్లాడుతున్న రోజులవి. వాటి ఆకలి మంటల నుంచి ఆంధ్ర దేశంలో సత్యాగ్రహం ప్రజ్వలించింది. ఈ భయంకర పరిస్థితిని ఆధారంగా తీసుకొని, అప్పటి చేనేత వస్త్రాల నిల్వలను విడుదల చేయటానికే రిబేటు వుద్దేశించబడిందనీ, చేనేత వస్త్రాల వుత్పత్తి పెంచటం దాని ఆశయం కాదనీ అఖిల భారత చేనేత బోర్డు వాదించింది. సెస్సు ప్రణాళికల్లో ఉద్ధేశించిన పథకం రిబేటు రిబేటు పథకం నుంచే సెస్సు ప్రణాళికలు క్రమంగా రూపొందినవని కూడా చెప్పవచ్చు.

ఇలా యీ విషయం వాదోపవాదాల్లో నలుగుతూ వున్న సందర్భంలోనే మద్రాసు రాష్ట్ర విభజన, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటం జరిగింది. ఆతరువాత మద్రాసు రాష్ట్రం రిబేటు పథకాన్ని అంగీకరించింది. ఏదో ఒక రూపంలో ప్రభుత్వం యివ్వ నున్న సహాయాన్ని నిరాకరించటం కంటే వినియోగించుకొని వీలైనంత మేలు పొందటమే ఉచితమనే భావమే యీ చర్యకు మూలం. ఈ అభిప్రాయమే అప్పటి మన ఆంధ్ర ప్రభుత్వానికి కూడా కలిగింది. 1955 సంవత్సరంలో ఆంధ్ర పరిశ్రమల మంత్రి శ్రీ యస్ బి.పి. పట్టాభిరామారావుగారు కర్నూలులో ఒక సమావేశ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆంధ్ర చేనేత సహకారసంఘ ప్రతినిధిగా అప్పటి అధ్యక్షులు శ్రీ దామ్మలపాటి రామకాంతరావుగారు, సహకార సంఘాల రిజిస్ట్రారు, శ్రీయుతులు ప్రగడ కోటయ్య, మాచానిసోమయ్యగార్లు పాల్గొన్నారు. రిబేటు పథకాన్ని పరిశీలన చర్యగా అమలుపరిచి చూడవలసిందనీ, ఆంధ్ర రాష్ట్రానికి రిబేటు పథకం క్రింద కేటాయించబడిన ధనం నిష్ప్రయోజనంకాకుండా చూడవలసిందనీ శ్రీ పట్టాభి రామారావుగారు విజ్ఞప్తి చేశారు. చేనేత పారిశ్రామికులు ఉపయోగించే నూలు పై రిబేటు ఇవ్వటమే సక్రమమైన పద్ధతని, వస్త్రాల అమ్మకం పై ఇచ్చే రిబేటు అనేక అక్రమ మార్గాలకు, దుర్వినియోగానికి దారి తీస్తుందని చేనేత ప్రతినిధులు ఆ సమావేశంలో గట్టిగా వాదించారు. చేనేత వస్త్రాల నిల్వలను తాత్కాలికంగా విడుదల చేయటమే రిబేటు యొక్క ఆశయంగా చెప్పబడుతూ వుండటం చేత మంత్రిగారి విజ్ఞప్తిని పురస్కరించుకొని, రిబేటు పద్ధతిని ఒక పరిశీలన చర్యగా చేనేత నాయకులంగీకరించారు. అంతటతో రిబేటు పథకం ఆంధ్ర రాష్ట్రంలో అమలులోకి వచ్చింది. అయితే, అప్పుడు విపరీతంగా ఉన్న చేనేతవస్త్రాల నిల్వలు తగ్గిపోయిన అనంతరం యీ పథకంతగిపోవలసివుంది కాని, యీ పథకాన్ని దుర్వినియోగంచేసి దానివలన లాభించేవారు చేసిన ఆందోళన ఫలితంగా సెస్సు ప్రణాళికల్లో రిబేటు పథకం శాశ్వత భాగమైంది.

రిబేటు పథకం తొలుదొల్తి చేనేత సహకార సంఘాలకే పరిమితం చేయబడింది. రిబేటు మేరకు చేనేత సహకార సంఘాలు ఉత్పత్తిచేసిన వస్త్రాలు తగ్గింపు ధరలకు అమ్ముడుపడుతూ ఉండటంచేత ఈ పరిస్థితి సహకార సంఘాలకు వెలుపల ఉన్న చేనేత పారిశ్రామికులకు నష్టదాయకంగా పరిణమించింది. చేనేత సహకార సంఘాలు, రిబేటు తగ్గింపులో అమ్ముడుపడుతున్న బట్టలతో సమానంగాచేనేత సహకార సంఘాల వెలుపలవున్నవారు నేసిన బట్టలు అమ్ముడుపడని పరిస్థితి ఏర్పడింది. ఈ పోటీలో సహకార సంఘాల వెలుపలనున్న చేనేత పారిశ్రామికులు రిబేటు మేరకు తమ మజూరీని కోల్పోవలసిన దుర్గతి ఏర్పడింది. ఆత్మహత్యా సదృశమయిన ఈ పరిస్థితిని నివారించడంకోసం, సహకార సంఘాల వెలుపలవున్న చేనేత పారిశ్రామికులు నేసిన బట్టలపై కూడా రిబేటు ఇవ్వవలసిందిగా చేనేత కాంగ్రెస్ ఆందోళన సాగించింది. దీనిఫలితంగా సహకార సంఘాల వెలుపలవున్న చేనేతవారు నేసిన బట్టలపై కూడా రిబేటు నివ్వటానికి భారత ప్రభుత్వం 1954 లో నిర్ణయం చేసింది. 1955 నుంచి ఈ విధానం అమలులోకి వచ్చింది, సహకార సంఘాల వెలుపల సాగుతున్న చేనేత వస్త్రోత్పత్తి వ్యక్తులు పరంగా జరుగుతూ ఉండటంచేత రిబేటు దుర్వినియోగానికి ఎక్కువ అవకాశాలేర్పడ్డాయి. కొన్నిచోట్ల కేవలం పుస్తకాలలో జమాఖర్చులు చూపటం ద్వారానే రిబేటు పొందటం కూడా జరిగింది. ఈ విపాద పరిస్థితిలను గమనించిన పిమ్మట భారత ప్రభుత్వం మరుసటి సంవత్సరంలోనే, అంటే 1956 లోనే సహకార సంఘాలవెలుపల తయారయ్యే చేనేత వస్త్రాలపై రిబేటివ్వటం మానివేసింది అయితే చేనేత సహకార సంఘాలలో మాత్రం ఈ లోపం జరగదని ప్రభుత్వం ఆశించింది. రిబేటు పద్ధతిలో సహజంగా వున్న బలహీనతను ఆధారంగా తీసికొని సంఘాలలో కూడా కొందరు అవినీతికి పాల్పడుతూనే వున్నారు. ఈ లోపాలు అధికారులకు తెలియవనటానికి వీలు లేదు. అయితే, వీటిని అరికట్టడానికి కావలసిన యంత్రాంగం వీరి చేతుల్లో లేదు. ఈ పరిస్థితుల్లో రిబేటు ఉన్నంత కాలం అవినీతి కూడా తోడుతోడుగా వుండేటట్లే తోస్తున్నది.

రిబేటు ద్వారా కలిగే ప్రయోజనం యొక్క స్వభావాన్ని పరిశీలించినప్పుడు రిబేటు పథకం యెంత నిష్ప్రయోజనమైనదో తెలిపోతుంది. రిబేటు వల్ల చేనేత వస్త్రాల ధరలు తగ్గుతున్న మాట వాస్తవమే కాని రిబేటు వల్ల ఫలితం పొందేది వినియోగదార్లే కాని పారిశ్రామికుడు కాదు. రిబేటు శాశ్వతంగా వుంటుందన్న హామీ లేదు. అది ఆగిపోయినప్పుడు చేనేత వస్త్రాల విడుదల వెంటనే స్తంభించి పోతుంది. ఇన్నాళ్ళు రిబేటు తగ్గింపుకు అలవాటు పడ్డ వినియోగదారుడు తగ్గింపు లేకుండా చేనేత వస్త్రాలు కొనడానికి యిచ్ఛగించడు. ఇన్నాళ్ళు తనకివ్వబడుతున్న సౌకర్యం రద్దు చేయబడినట్లు భావించి విరక్తి పొందుతాడు. వినియోగదారునిఅభిమానాన్ని యీ విధంగా కోల్పోవడంతో మరల చేనేతవస్త్రాలు దేశమంతటా భారీ యెత్తున నిల్వఅయిపోయి కథ మొదటికి వస్తుంది. ఒకొక్కప్పుడు ఒకానొక ప్రక్రియను మనం ప్రారంభించి దాని నుంచి తప్పుకోలేని పరిస్థితిలో పడతాం రిబేటు వ్యవహారం కూడా అలాగే తయారైంది. తీసివేస్తే ఒకతంటా, తీసివేయకపోతే మరొక తంటా. ఆదినుంచీ చేనేత కాంగ్రెస్ యీ రిబేటు పద్ధతికి వ్యతిరేకంగానే వుంది. దీనివల్ల కలుగుతున్న దుష్పరిణామాలను చేనేత కాంగ్రెసు అనేక పర్యాయములు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించింది. కేంద్ర ప్రభుత్వం కూడా కొంత వరకు యీ సత్యాన్ని గుర్తించినట్లుగానేతోస్తున్నది అందు చేనేతనే కాలోలరిబేటును వీలైనంత త్వరలో రద్దుచేయాలనే భావం యిటీవల కనిపించింది. రిబేటురేటును కొంత కాలంపాటు తగ్గించటం జరిగింది. కానీ, కొంత కాలం అలవాటుచేసిన రిబేటును తగ్గించటం వల్ల చేనేత వస్త్రాలమ్మకాలపై దానిప్రభావం వెంటనే కన్పించింది. ఈవిధంగా రిబేటు అనేది ఒక విషవలయంగా తయారైంది. రిబేటు పథకాన్ని అమలు పరిచేనాడే యీ పరిణామాలు వస్తాయనే దూరదృష్టివుండివుంటే యిప్పుడింతగా ఆలోచించవలసిన పనివుండేదికాదు.

శాశ్వతం కాదు

పరిశ్రమలన్నీ శాశ్వతం కావుంటే కుదరదు. ఉన్నంతవరకే వాటి ప్రయోజనం కూడా లేదు. శాశ్వతలిక ఉపశాంతి శాశ్వత పరిష్కారాలు కావలసి. అయితే, చేనేత పరిశ్రమను తగలని విధంగా రిబేటును ఉపసంహరించటం ప్రస్తుత కర్తవ్యం. రిబేటు ఉపసంహరిస్తే అందుకు కేటాయించబడుతూ వున్న డబ్బు ఏ మార్గాన వినియోగించాలనేది మరొక ప్రశ్న. రిబేటు పథకాన్ని ఉపసంహరించటం ఆ ధనాన్ని చేనేత పరిశ్రమకు శాశ్వత ప్రయోజనకరంగా వినియోగించటం— యీ రెండు అంశాలు ఏకముగానే ఆలోచించవలసి వుంటుంది. ఇప్పటికి రిబేటు క్రింద ఆంధ్ర ప్రాంతంలో దాదాపు 75 లక్షలరూపాయలు వ్యయమైనవి. చేనేత సహకార సంఘాలకు ప్రత్యేకంగా ఒక పెట్టుబడి సంస్థను ఏర్పాటుచేసి ఆ సంస్థలో ఈ నిధిని ప్రభుత్వపు వాటా ధనంగా నిక్షేపించ వలసిందిగా మనం కోరివున్నాం. ప్రభుత్వం అలా చేసివున్నట్లయితే అది ప్రభుత్వ ధనం క్రింద ఆ సంస్థలో వుండిపోయేది. ముప్పుడు చేనేత కేటాయింపులు కూడా యీ మొత్తానికి జత చేసుకోవచ్చు. దాదాపు 25 లక్షల రూపాయలు ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో రిజర్వు నిధులు వున్నవి. ఈ మొత్తం, ఆ మొత్తం కలిస్తే కోటి రూపాయలు కాగలదు. ప్రభుత్వం హామీ మీద అంతకు పదిరెట్లు రిజర్వు బ్యాంకు నుండి ఋణ సౌకర్యం లభించి వుండేది. 10 కోట్ల రూపాయల ఆర్థిక సౌకర్యం సమకూరి వుండేది. ఈ 10 కోట్ల రూపాయల ద్వారా ఆంధ్ర ప్రాంతంలోని చేనేత సహకార సంఘాలలో వున్న 1 లక్ష 70 వేల మగ్గాలకు పూర్తిగా పెట్టుబడి సౌకర్యం ఏర్పడేది. సంవత్సరం పొడువున పూర్తిగా పని కల్పించాలంటే మగ్గం ఒకటికి 800 రూపాయల పెట్టుబడి వుండాలని ప్రభుత్వమే అంచనా కట్టి వుంది.

ఈ అంచనా ప్రకారం 1 లక్ష 70 వేల మగ్గాలకు 5 కోట్ల 10 లక్షల రూపాయలు పెట్టుబడి అవసరం. ఇంత వరకు రిబేటుపై చేసిన వ్యయాన్ని చేనేత పెట్టుబడి సంస్థలో నిక్షేపించి వున్నట్లయితే యింతకు రెండింతలుగా చేనేత సహకార సంఘాలకు పెట్టుబడి సౌకర్యం కలిగివుండేది. చేనేత సహకార సంఘాల పెట్టుబడి సమస్య కూడా శాశ్వతంగా పరిష్కారమై వుండేది. కాగా మరదృష్ట వశాత్తు అలాజరగలేదు. ఇప్పుడైనా ప్రభుత్వం వెంటనే రిబేటు పథకాన్ని, చేనేత శాశ్వత రక్షణకు వుపయోగించే యితర విధాల వినియోగిస్తే ఎంతో మేలు చేకూరుతుంది.

ఈ సందర్భంలో ఈ క్రింది సూచనలు రిబేటు ధనం వినియోగానికి ప్రత్యామ్నాయ మార్గంగాను, చేనేత పరిశ్రమకు అభ్యుదయ సాధనంగాను-ఉభయ విధాల ఉపకరించ గలవని భావిస్తున్నాను:

1. ప్రాథమిక సంఘాలకు తగిన ఆర్థిక వసతి కల్పించడం కోసం ఒక ఆర్థిక సంస్థను నిర్మాణముచేసి, అందులో ఏటేటా 10 లక్షల రూపాయల చొప్పున రిబేటు కేటాయించి ప్రభుత్వం వాటా ధనం తీసుకోవాలి.

2. స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు, జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు, విస్తృత సహకార సంఘాలు, మార్కెటింగు సహకార సంఘాలు మొదలైన వాటిలో ఏవిధంగా ప్రభుత్వం వాటాలు తీసుకొంటున్నదో, అదే విధంగా ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో ప్రస్తుతం వున్న వాటాధనం మేరకు ప్రభుత్వం వాటాలు తీసుకోవాలి.

3. చేనేత సహకార సంఘాలకు కావలసిన నూలంతా ఇంచుమించు ఇతర రాష్ట్రాలనుంచే లభిస్తున్నది. ఇట్టినూలుపై విధించే రాష్ట్ర, అంతరాష్ట్ర అమ్మకపు సుంకాలు రద్దుచ్యేయాలనవరకు ఆ పన్ను మేరకు ప్రాథమిక సంఘాలకు నూలుపై మురకా ఇవ్వాలి.

4. నూలు రవాణాపుడ అయ్యే ఖర్చులు, తదనుబంధ వ్యయం మురకా ఇవ్వాలి.

5. వ్యవసాయోత్పత్తిదారుల సహకార సంఘాలు నిర్మించుకొనే గోదాములకు అయ్యే ఖర్చులో 50 శాతం గ్రాంటుగాను, 50 శాతం అప్పుగాను ప్రభుత్వం యిస్తున్నది. ఇదే పద్ధతి ననుసరించి ప్రాథమిక చేనేత సహకార సంఘాలు నూలు, బట్టలు మొదలైనవి నిల్వచేసుకోవటానికి గోడౌనులు కట్టుకొనే సందర్భంలో, ప్రదర్శన శాలలు నిర్మించే సందర్భంలో, ఋణ సౌకర్యం, గ్రాంటు సౌకర్యం కల్పించాలి.

6. చేనేత సహకార సంఘాలకు విపరీతమయిన నష్టం వాటిల్లిన సందర్భాలలో ఆ నష్టాన్ని భరించాలి

7. రాష్ట్రంలో విశేషంగా విడుదల కాగల నిర్ణీతమయిన రకాల చేనేత వస్త్రాల ధరలను నిర్ణయించి, అవి ఆ ధరలకు అమ్ముడుపోని సందర్భాలలో వాటి ధరల తదుగును ముదరాజ్ఞివ్వాలి.

ఈ సూచనలు రిబేటు కేటాయింపులను సద్వినియోగపరచటానికి, చేనేత పరిశ్రమకు ఎక్కువగా తోడ్పడటానికి ఉపకరిస్తాయి కనుక ప్రభుత్వం వీటిని సానుభూతితో పరిశీలించి తగు చర్య తీసుకోగలదని ఆశిస్తున్నాను.

హోండురాస్‌లో విప్లవం

బెలైజ్, ఫిబ్రవరి 10

హోండురాస్ రిపబ్లిక్‌లో విప్లవం అణచివేయ బడినదన్న వార్తలను హోండురాస్ తిరుగుబాటుదారుల రేడియో ఖండించినది.

రిపబ్లిక్‌లో రెండు రాష్ట్రాలలో తీవ్ర పోరాటం సాగుతున్నదనీ, ప్రభుత్వ సేనలు పరాజయం చెంది పారిపోతున్నాయనీ రేడియో ప్రకటించినది.

తిరుగుబాటు దారులు విజయం పొందుతున్నట్టు వారా తెలిసిన లాటిన్ అమెరికన్ అన్యులు విప్లవం అణచబడినదనటం పట్టి వ్యర్థ ప్రలాపన తప్పమరో ఇతరం కాదని పై రేడియో ప్రకటించినది

రేడియో ప్రసారంలో మధ్య మధ్య పాంకేతాల ద్వారా పెరిగి ప్రాంతాలలోని తిరుగుబాటు వైఖ్యాలు ఉత్తర్వులు పంపబడినవి.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ నుంచి ప్రతిపక్ష సభ్యుల నిష్క్రమణ

కలకత్తా, ఫిబ్రవరి 10

గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపే తీర్మానంపై మాట్లాడతానని నేడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఆహార మంత్రి శ్రీ పి సి సేన్ లేచి నిల్చోగానే ప్రతిపక్ష సభ్యులు సభనుంచి నిష్క్రమించారు.

ఆహారమంత్రి లేచి నిల్చోగానే ప్రతిపక్ష సభ్యులలో పలువురు "మేము మీ ఉపన్యాసం వినదలచుకోలేదు. బియ్యం బహిరంగ మార్కెట్‌లో ఎప్పుడు లభ్యమవుతాయో మాకు చెప్పండి" అని అరచారు.

దానికి సమాధానంగా శ్రీ సేన్ ప్రతిపక్ష సభ్యులు తమ ప్రసంగాన్ని వినదలచుకోనట్లయితే తాము ప్రసంగం మానుకుంటామని అన్నారు.

ఇంతలోనే అసెంబ్లీలో అరుపులు, పెడబొబ్బలు ప్రారంభమయినాయి. ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ లేచి నిల్చుని ఏదో చెప్పారు. కాని వినిపించలేదు. వెంటనే ప్రతిపక్ష సభ్యులందరూ తమ స్థానాలను సర్దుకొని మూకుమ్మడిగా బయటికి వెళ్ళిపోయారు. ఒక్క స్వతంత్ర సభ్యుడు మాత్రం వెళ్ళలేదు.

ప్రతిపక్ష సభ్యులు నిష్క్రమించిన తర్వాత శ్రీ సేన్ తమ ప్రసంగం మానేసి మూసివున్నారు. తర్వాత ఒక కాంగ్రెస్ సభ్యుడొకరికపై తిరిగి ప్రసంగించారు. తదుపరి తర్వాత డాక్టర్ బి. సి. రాయ్ ప్రసంగించారు.

తర్వాత గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపే తీర్మానం ఆమోదించబడింది.

ప్రధానికి అర్థం తెలియని పదం

జావోలి, ఫిబ్రవరి 10

ప్రధాని, నెహ్రూకు కూడా అర్థం కాని హిందీ పదాలున్నాయి. ఈ రోజు తక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో ప్రధానిని ఆహ్వానిస్తూ ఒక స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఉపయోగించిన పదానికి అర్థమేమిటని ప్రధాని అడిగారు.

ఆ కాంగ్రెస్ నాయకుడు ఇలా అన్నాడు: "సమయం చాలా కొద్దిగా ఉంది గనక మిమ్మల్ని ఆహ్వానించటానికి అట్టే సమయం తీసుకోకుండా మీరు ప్రసంగించి మమ్మల్ని లాభాన్వితులను చేయాలని కోరుతున్నాను"

ఈ వాక్యంలో ఆయన ఉపయోగించిన "లాభాన్వితుడ్" అనే పదానికి అర్థమేమిటో ప్రధానికి తెలియలేదట. దాని అర్థమేమిటని అడిగారు. ఆయన వివరించినమీదట "అలాగా మీరింకా మైనా అన్నారేమోనని అనుకున్నాను" అని ప్రధాని ఛలోక్తి విసిరారు.

రివాజుగా వస్తున్న డిజైన్లలో

సరిక్రొత్త ధోరణి,

భారత దేశపు చేనేత

పారిశ్రామికుల

కళాసృష్టిలో కనిపిస్తున్నది

అలంకరణకు, సౌందర్యానికి,

ధరించడానికి

అత్యద్భుతమైన ఎన్నిక

చేనేత వస్త్రాలు

అఖిల భారత చేనేత సప్తాహం

1959 ఫిబ్రవరి 8-15.

ALL INDIA HANDLOOM BOARD

DA 58/424

సుఖ జీవనానికి

కీలకం అధిక ఉత్పత్తి

మీ జీతంలో సమకూర్చుకొనగలిగే వస్తువులు, సౌకర్యాలపై మీ సుఖజీవనం ఆధారపడి ఉంటుంది. పారిశ్రామిక శాంతి, ఆర్థిక ఉత్పత్తి సాధింపబడితేనేగాని, ప్రణాళిక జయప్రదం కాజాలదు. స్వల్ప ఉత్పత్తి అంటే స్వల్ప వేతనాలూ, అధిక ధరలూను!

- క్రమ శిక్షణా సూత్రాలు అవలంబించడం మీకూ, మీ పరిశ్రమకూ, మీ దేశానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.
- పనిలో జాప్యం, సమ్మెలు కట్టడం మానుకోండి.
- తోడి పనివారితో సహకార భావం పెంపొందించుకోండి.
- శాంతియుత పద్ధతుల ద్వారా వివాదాలు పరిష్కరించుకోండి.
- అధికోత్పత్తి ఆశయాలు సాధింపబడేలాగు పనిచేయండి.
- మీకు లభించే అదనపు ఆదాయం, బోనసులు భారత ప్రభుత్వంవారి చిన్న మొత్తాల పొదుపు పథకంలో మదుపు పెట్టండి. అది మీకూ, మీ దేశానికీ క్షేమకరం.

ప్రణాళికకు సహకార మివ్వండి—

మీ మేలుకు ఫీరు కృషి చేయండి!



DA--58/390

కాశ్మీర్‌లో మంచు వర్షం

శ్రీనగర్, ఫిబ్రవరి 10

కాశ్మీర్‌లో ఈ రోజున తిరిగి మంచు కురిసినది.

శ్రీనగర్‌లో నిన్న సాయంకాలం నుంచి మంచు కురవటం ప్రారంభమై, ఈరోజు సాయంకాలం వరకు మొత్తం ఆరు అంగుళాల మంచు కురిసినది.

శ్రీనగర్ నుంచి ఇతర ప్రాంతాలకు విమానాల రాక పోకలు ఆగి పోయినవి.

చినీ లోయలో

హిమాచల్ ప్రదేశ్ తూర్పు భాగంలో ఉన్న చినీ లోయలో కూడా నిన్న రాత్రి నుంచి తెరిపి లేకుండా మంచు కురుస్తూ ఉన్నట్టు తెలుస్తున్నది. మొత్తం మూడడుగుల మంచు కురిసినదట.

హిమాచల్ ప్రదేశ్ వాయవ్య భాగంలో ఉన్న పాంగ్ లోయలో ఒక అడుగు మంచు కురిసినట్టు మరో వార్త వల్ల తెలుస్తున్నది.

సిమ్లాలో ఈ రోజున సన్నని జల్లులు పడ్డాయి.

కలకత్తా ఆంధ్రుల రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

కలకత్తా, ఫిబ్రవరి 9

కలకత్తా ఆంధ్ర సంఘంవారిచే జనవరి 26న భారత రిపబ్లిక్ దినోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుపబడింది. "ప్రజాసేవ" పత్రికా సంపాదకులు శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావుగారు సంఘ కార్యాలయంపై జాతీయ పతాకావిష్కరణ జరిపారు. వివిధ భాషలలోనూ జాతీయ గీతిక గానం చేయబడింది. పిమ్మట బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్ట బడ్డాయి. అనంతరం జరిగిన ఆంధ్రసంఘ సభ్యుల సమావేశంలో శ్రీ కుటుంబరావుగారు ఉపన్యసిస్తూ ప్రస్తుత ఆంధ్ర రాజకీయ, సాంఘిక పరిస్థితులను వివరించారు. పత్రికా సంపాదకులు శ్రీ కుటుంబ

ట్యూనీషియా భూభాగంపై ఫ్రెంచి సైనికుల కాల్పులు

ఒకని మరణం, పలువురికి గాయాలు

ట్యూనిస్, ఫిబ్రవరి 10

కాసరీన్‌కు పశ్చిమదిశలో ట్యూనీషియా భూభాగంపైకి ఫ్రెంచి సైనికులు ఫిరంగులతో కాల్పులు జరపగా ఒక ట్యునీషియన్ పౌరుడు మరణించటము, పలువురు గాయపడటము జరిగినట్టు నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడింది. ఆస్తికి కూడా చాలా నష్టం సంభవించినదట.

ఈ సంఘటన చాలా "తీవ్రమైనదని" గత కొద్ది రోజులుగా ట్యునీషియా, ఫ్రాన్స్‌లమధ్య ఉద్రిక్తత పెరుగుతున్నదని ఆ ప్రకటన పేర్కొన్నది.

పూనా నగరానికి ఆఫ్ఘన్ ప్రధాని ప్రయాణం

ఆసన్‌సోల్, ఫిబ్రవరి 11

ఆఫ్ఘన్ ప్రధాని సర్దార్ మహమ్మద్ దావుద్ నేటిఉదయం ఇక్కడనుంచి పూనానగరానికి బైల్దేరివెళ్ళారు.

ఇక్కడి విమానాశ్రయంలో కొద్ది సేపు ఆగిన సర్దార్ దావుద్ విమానం ఇక్కడినుంచి 9-30 గంటలకు బైల్దేరినది.

రావుగారి కృషిని ప్రశంసిస్తూ శ్రీ ముక్కామల శేషేశ్వరరావు గారు ప్రసంగించారు. ఈ సభకు కలకత్తా ఆంధ్ర మహిళలు పెక్కుమంది హాజరయ్యారు. శ్రీ వెంకటేశ్వరగారి వందన సమర్పణతో సభ సమాప్తమయింది.

వరంగల్లులో బీహార్ ప్రతినిధులు

భూ సంస్కరణలు అమలు జరుగుతున్న పద్ధతి పరిశీలన

హైదరాబాద్, ఫిబ్రవరి 11

బీహార్ ప్రతినిధివర్గం ఒకటి వరంగల్లుజిల్లాలో భూ సంస్కరణలు అమలు జరిగిన విధానాలను, సహకారోద్యమాభివృద్ధిని పరిశీలించటానికి వచ్చారు వీరిలో బీహార్ ప్రభుత్వ డిప్యూటీ రెవెన్యూమంత్రి, ల్యాండ్‌రికార్డుల కమిషనర్, శాసనసభా, శాసన మండలి సభ్యులు ఉన్నారు. ప్రతినిధి వర్గానికి జిల్లా కలెక్టరు శ్రీ మోహిన్ బిన్ షమీరు స్వాగతమిచ్చి, వారి వెంట పర్యటనలో పాల్గొన్నారు. జనవరి 31వ తేదీ, ఫిబ్రవరి 1వ తేదీలలో ములుగు, నరసంపేట తాలూకాల్లో అనేక గ్రామాలు వారు సందర్శించారు. రక్షిత కౌలుదార్లుగానూ, భూ భాగం దక్కులుగానూ చట్టరీత్యా ప్రకటించబడిన అనేక ముంది రైతులను కలిసి వారు మాట్లాడారు. భూమి దున్నే రైతులమీదభూసంస్కరణలప్రభావాన్ని వారు ప్రత్యక్షంగా తిలకించి, సెలకొల్పటానికి చిన్న రైతులకు శిక్షణ, సహకారం, ప్రోత్సాహం లభిస్తున్న విధానాలను వారు గమనించి మెచ్చుకొన్నారు. మేలు రకం విత్తనాలు వాడుతున్న ప్రాంతాలు దర్శించి, రసాయనిక ఎరువులను రైతులు ఎంతవరకు ఉపయోగిస్తున్నారో పరిశీలించారు. ఈ బృందంలోని సభ్యులు, అనేక చోట్ల కంపోస్టు ఎరువు గుంటలను, మైనర్ యిరిగేషన్ కార్యక్రమాల క్రింద మరమ్మతులు జరుగుతున్న అనేక చెరువులను, బావులు సబ్సిడీ పథకం క్రింద నిర్మించబడుతున్న కొత్త బావులను కూడా చూసి సంతృప్తి ప్రకటించారు.

ఉత్పత్తి వ్యయం

(4వ పేజీ తరువాయి)

రచయిత కూడా యీ పైన జెప్పిన అన్ని చోట్ల నుంచీ తనకు కావలసిన సమాచారాన్ని సేకరించుకుంటూ ఉంటాడు. కళలూ, వస్త్రాలూ, దుస్తులూ అలంకరణ, ఫొటోగ్రాఫులు, ఆధునిక సాంకేతికసమాచారం, సమకాలీనకళలకు సంబంధించిన పత్రికలు, అందచందాలకు సంబంధించిన సమాచారం అంతా ఉండే సమగ్రమైన గ్రంథాలయం ఒకటి నెలకొల్పబడుతున్నది. ఈ భాండాగారంలో ప్రాచీన కాలం నాటివి, సమకాలీన నాటివి అయిన రకరకాల బట్టల నమూనాలు కూడా సేకరించి భద్రపరచబడుతున్నాయి. ప్రతి కేంద్రం నుంచీ అనుబంధంగా కళాకారులకు బట్టల నమూనాల (నమోనాలకాపీలు) తయారుదేసే పనిలో శిక్షణ గరపడానికి స్టూడియోలు నెలకొల్పబడుతున్నాయి. నమూనాల నేతలోనూ, రంగుల అద్దకంలోనూ మేలైనకం కొత్త పద్ధతులు సూచించడం కోసం ఈ కళాకారులను ప్రధాన ఉత్పత్తి కేంద్రాలన్నిటికీ పంపుతూ ఉంటారు.

రంగుల అద్దకం

ప్రతి కేంద్రానికీ అనుబంధంగా అద్దకాలకు సంబంధించిన సమగ్రమైన లేబొరేటరీ ఒకటి ముఖ్యంగా నెలకొల్పబడుతున్నది. ఇందులో పరిశీలించి ధ్రువపరచిన నమూనాలమైన అద్దకపు పద్ధతులూ, విధానాలూ పరిశ్రమకు అందించబడుతున్నాయి. ప్రతి కేంద్రానికీ అనుబంధంగా అక్కడ తయారైన నమూనాల ప్రకారం ఇట్టలను నేయడానికి 12 మగ్గాలు వెలకొల్పబడినవి.

నేత పద్ధతులను అభివృద్ధి చేయడానికి కూడా యితర ప్రయోగాలు జరుగుతున్నాయి. ఈ కేంద్రాలలో జరుగుతున్న వివిధానేక ప్రయోగాల ఫలితాలను పారిశ్రామికులకు, వినియోగదారులకు అందజేస్తున్నారు. ఇందుకోసమే యిక్కడపనిచేసే సిబ్బందిపారిశ్రామికులతో అత్యంత సన్నిహితమైనసంబంధాలను నెలకొల్పుకున్నారు. రకరకాలనమూనాలు, సమూనాలు, ఛాయా భేదాలూ అన్నీ కూడా వాటి ఉత్పత్తికి సంబంధించిన సర్వ సాంకేతిక సమాచారంతో సహా పారిశ్రామికులకు అంద జేయబడుతున్నాయి.

ఈ కేంద్రాల పరిశీలనకు పంపబడిన ప్రత్యేక సమస్యలను గురించి కూడా తగు శ్రద్ధ వహిస్తున్నారు. ఇక్కడ ప్రయోగాల ఫలితంగా రూపొందించిన కొత్తరకం నమూనా బట్టలను వినియోగదారులకు పరిచయంచేసే నిమిత్తం అఖిల భారత చేనేత వస్త్ర అమ్మకాల సహకార సంఘం ద్వారానూ, యితర విక్రయ సంస్థల ద్వారానూ ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఆధునిక పద్ధతులలో అద్దకం దుకాణాలూ, నమూనాల తయారీ కేంద్రాలను నెలకొల్పడానికి చేనేత పరిశ్రమ ఉత్పత్తులను సర్వ విధాలా అభివృద్ధి పరచడానికి సెస్సు నిధినుంచి ధన సహాయం చేయబడుతోంది. (పి.ఐ.బి.)

హస్తకళ పేటలో అంబర్ చరఖా శిక్షణాలయం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 11

హస్తకళ పేటలో అంబర్ చరఖా శిక్షణాలయం మూడు మాసముల పాటు నిర్వహింపబడును.

చేనేత పరిశ్రమలో ఆధునిక పరికరాలు

(2వ పేజీ తరువాయి)

పడుగును బొట్టులు కట్టియు లేక చుట్టులు చుట్టియు నేస్తూ వుండటంచేత చుట్టు మారినప్పుడు బొట్టు తిరుగ కట్టవలసి వచ్చినప్పుడు నేత కొంతదూరం సరిగా రాకపోవటం పరిపాటిగా వుండేది. రోలరు మగ్గాల వల్ల యీ లోపం తీరిపోయింది. అంతే కాక కొంత సమయం కూడా కలసి వచ్చిందని చెప్పవచ్చు. సెస్సు ప్రణాళికల క్రింద కూడా పడుగు దోనెల సరఫరా పథకం చేర్చబడి చేనేత పారిశ్రామికులకు ఉచితంగా పంచిపెట్ట బడుతున్నవి.

చేనేత వస్త్రాల నాణ్యమూ, డిజైన్లూ, రంగులూ అభివృద్ధి చేయటానికి కూడా సెస్సు ప్రణాళికల్లో పథకాలు చేర్చ బడినవి. వివిధ రకములైన ఆధునిక పరికరములను క్రొత్త రకాల మగ్గాల నుపయోగించే విధానం, డిజైన్లు అభివృద్ధి చేయటం, చేనేత పారిశ్రామికులకు సేర్పటం కోసం 1955 సంవత్సరంనుంచి సెస్సు ప్రణాళికల క్రిందఆంధ్ర జిల్లాలో 25 మంది డిమాన్‌స్ట్రేటర్లు నియమించ బడ్డారు. వీరు ఆయా చేనేత కేంద్రాలకు వెళ్ళి క్రొత్త డిజైన్లు అభివృద్ధికరమైన పరికరాలు, ఫెడల్ మగ్గాలు మొదలయిన క్రొత్త రకం మగ్గాలు ప్రవేశ పెడుతున్నారు. సెస్సు ప్రణాళికల క్రింద నూతనంగా ప్రవేశ పెడుతున్న అభివృద్ధికరమైన పరికరాలను గురించి విడి విడిగా సంగ్రహంగా తెలియ జేస్తాను.

చేనేత పారిశ్రామికులు నానా రకం వస్త్రాలు నేయటానికి వీలుగా తేలికగా ఉండే మగ్గాలు సెస్సు ప్రణాళికల క్రింద సరఫరా చేయబడుతున్నై. పడుగు దోనెలు, గుడ్డ దోనెలు కూడా యివ్వబడుతున్నవి. చేనేత వస్త్రం యొక్క నాణ్యం దాన్ని నేసే చేనేత పారిశ్రామికుని హస్త కౌశలంపై ఆధారపడి ఉంటుంది. పేక పోగుల ఎడం క్రమబద్ధం ఉన్నప్పుడే నేత నాణ్యంగా ఉంటుంది. బట్టలోట సమంగానూ, మరోక చోట సన్నంగానూ, పేక పోగులు పడినట్లయితే ఆ నేత యింపుగా ఉండదు. నేత అంతా ఒకే రకంగా రావాలంటే పారిశ్రామికులు మెలకువతో చేతికి లిగబట్టి పేక పోగులను దట్టించ వలసి ఉంటుంది. ఎంత నేర్పరియైన చేనేత పారిశ్రామికునికైనా నేతలో అక్కడక్కడ లోపాలు రాక పోవవు. ఈ లోపాలు సవరించడానికి "చేకప్ మోషన్ ఎటాచ్‌మెంట్"లో ఈ రెండు విధములైన పద్ధతులున్నవి.

చేనేత వస్త్రాల అంచులలో డిజైన్లను ఎక్కువగా వ్యాప్తిలోకి తెచ్చి వాటిని వినియోగదారులకు ఆకర్షణీయంగా చేస్తేగాని అవి ప్రజాదరణ పొందవు. చేనేత పరిశ్రమలో డాబీలు ప్రవేశించడంతో యిందుకు తగిన సౌలభ్యం ఏర్పడింది. బ్యారల్ డాబీలతో పాటు లాటెన్ డాబీలు కూడా ప్రచారంలోకి రావడంతో డిజైన్లు కట్టుకోవడంచాలా తేలికైంది. పైన డాబీ కూడా ఈ సౌలభ్యాన్ని మరింత పెంచింది. రకరకాల పేటలు సన్న రకం చీరెలలో నేయడానికి ఈ పరికరాల ద్వారా సౌలభ్యం పెరిగింది. సెస్సు ప్రణాళిక క్రింద ఇవి కూడా చేనేత వారికి సరఫరా చేయబడుతున్నవి.

బట్ట అంతటా డిజైను వేయడానికి వీలుగా జాకార్డులు చేనేత పరిశ్రమలో ప్రవేశ పెట్టబడినవి. వీటి ద్వారా ముఖ్యంగా దువ్వట్లూ, జంపఖానాలు, పరుపు గుడ్డలూ, గృహాలంకరణ వస్త్రాలు మొదలయినవి ముదకరకాల్లో విశేషంగా తయారవుతున్నవి.

నేతలో ఎక్కువ అచ్చులు పెట్టి బట్ట అంతటా డిజైను వేయవలసి వచ్చినప్పుడు కమ్ములలో డిజైన్లు వేయవలసి వచ్చినప్పుడు అనులు తొక్కే పావు కోళ్ళసంఖ్య పెరుగుతుంది. గంట మగ్గాల్లో నాలుగు పావుకోళ్ళను మించే ఏర్పాటు చేయటానికి వీలుండదు. యీ అసౌకర్యాలను నివారించటం కోసం ఫ్రేముమగ్గాలుపయోగించబడుతున్నై. ఆంధ్రప్రదేశంలో ఈ మగ్గాలు సెస్సు ప్రణాళికలముందు అట్టే ప్రచారంలో లేవు. సెస్సు ప్రణాళికల అనంతరం ఇవి ఎక్కువగా ప్రచారంలోకి వచ్చాయి.

కళానిరతమైన వస్త్రాలు నేయటంలో చేనేత పారిశ్రామికునితో మిల్లులు పోటీ చేయలేక పోయినా సాదా రకం నేతల్లో మాత్రం చేనేత పారిశ్రామికుడు మిల్లు పోటీకి నిలుచుకోలేక పోతున్నాడు. మధ్యలో ఏదైనా మార్పు తెచ్చి దినసరి ఉత్పత్తిని ఎక్కువ చేయ కలిగినట్లయితే చేనేత పారిశ్రామికునికి జీవనభృతికి సరిపడు ఆదాయం కూడా లభిస్తుంది. ఒక విధంగా మార్కెటుకు అనువస్త్రాలను కొంచెం చౌకగా అందించటానికి కూడా వీలు కలుగుతుంది. ఈ అభిప్రాయం తోనే మిల్లు మగ్గాలను పోలిన ఫెడల్ మగ్గాలు సెస్సు ప్రణాళికల క్రింద చేనేత పరిశ్రమలో ప్రవేశ పెట్టబడ్డాయి. ఇతర రాష్ట్రాల్లో కొన్ని చోట్ల సెస్సు ప్రణాళికలకు ముందే ఈ మగ్గాలు అమలులో వున్నప్పటికీ ఆంధ్ర ప్రాంతంలోనికి మాత్రం సెస్సు ప్రణాళికల అనంతరమే ఇవి ప్రవేశించినవి. ఫెడల్ మగ్గాలు మొట్ట మొదట ప్రవేశపెట్ట బడినప్పుడు యివి పని చేయవేమోనని ఒకవేళ పని చేసినా వాటిని నడపటం తమచేత కాదేమోనని చేనేత పారిశ్రామికులు శంకించారు. కేవలం ముతకబట్టయితప్ప మరేవీ వీటిమీద నేయటం సాధ్యం కాదేమోనని కూడా సందేహించారు. కానీ క్రమ క్రమంగా యీ మగ్గాలు నడపటం అభ్యాసమైనకొద్దీ ఇవి గంగిగోవుల్లాగా స్వాధీనమైనవి. ఇప్పుడు వీటి మీద ముతక వస్త్రాలేకాక సన్నరకం బట్టలు కూడా సులభంగా నేయవచ్చునని అనుభవంవల్ల తెలింది. మామూలు మగమీ దికంటే యీ మగ్గంమీద రోజుకు రెండు మూడురెట్లు అధికంగా బట్ట తయారవుతుంది. పైగా చాలా పొడవాటి పడుగులు కూడా చుట్టనేయటానికి యీ మగ్గంలో అవకాశం వుండటంచేత ఎక్కువ సమయం కూడా కలిసివస్తూ వుంది. ఫెడల్ మగ్గాల మీద గాజూ, జాండే జీ, దువ్వట్లూ, పర్టింగులూ, కోటింగులూ, తుండుగుడ్డలు. మొదలైనరకాలు నేస్తున్నారు. 20 నెంబరు జములు నూలు నుంచి 80 నెంబరు జములు నూలు వరకు వీటిపై నేస్తున్నారు.

నూలును సరిచేయటంలో మరికొంత అభివృద్ధిని సాధించినట్లయితే 60,80 నెంబరు బట్టలు కూడా ఫెడల్ మగ్గాల మీద సులభంగా నేయవచ్చు. జరీ మొదలైనవి యీనాలు అక్కడక్కడ ఉపయోగించ బడుతూన్నా సెస్సు ప్రణాళికల ద్వారా ఇత్తడిపన్నెలూ ఇనుప పన్నెలూ విశేషంగా ప్రచారంలోకి వచ్చాయి. ఇనుప పోట్ల వార్నిష్ చేసిన పోళ్ళు కూడా ప్రచారంలోకి వచ్చాయి. వీటివల్ల వస్త్ర నిర్మాణంలో ఎంతో సౌలభ్యం, వేగం అలవడ్డాయి. గుడ్డనాణ్యత కూడా వీటివల్ల పెరిగింది. వీటికి తోడు మిల్లు నాడెలు విరివిగా వుపయోగంలోకి రావటం వల్ల కూడా కొంత సౌలభ్యం ఏర్పడింది. చెక్కపూచులు కూడా యిందుకు తోడ్పడ్డాయి.

పూర్వ కాలంలో చేనేతల మీద పడుగులు తోడే కాలంలో ఎక్కువ పాడవుల పడుగును పొయ్యటానికి త్వరగా పడుగులు పోయటానికి అవకాశం వుండేది కాదు. ఒకే దారంలో పడుగు పోయ వలసి వచ్చేది. మరి ఆసు వచ్చినతర్వాత ఒకేసారి చాలా దారాలలో పడుగు పోసే సౌలభ్యం ఏర్పడింది. దీని ద్వారా పడుగు పోయటంలో దాదాపు 40 రెట్లు వేగం హెచ్చింది. మర ఆసులు కూడా ఘుంనుమించు మర మగ్గాలలో పాకే ప్రచారంలోకి వచ్చాయి. మరాసు చాలా స్థలం ఆక్రమించటమే కాక దాదాపు 82 గజాల మేరకు మాత్రం పడుగు పోయకలుగుతూ వుంది. 82 గజాల పడుగు సరిచేసుకొని, అచ్చు అతుక్కొని మొలకట్టు మగ్గానవేసి 4, 5 రోజుల్లో నేస్తున్నారు. అది నేసిన పిమ్మట మరల సరిచేసిన పడుగును అచ్చు అతుక్కొని మొల కట్టుకొని మగ్గానవేసి నేయవలసి వస్తుంది. ఈ విధంగా ప్రతి 4, 5 రోజుల కొకసారి పని చెడిపోతూ వుంది. ఈపని చెరువును నిరాటంకంచేసే పెద్దపెద్ద పొడవాటి పడుగులు తయారు చేయుట మొకటే మార్గం. ఇందుకు వర్టికల్ వార్నింగ్, సెక్షనల్ వార్నింగ్, హారిజంటల్ వార్నింగ్‌చేసే క్రొత్తరకం పడుగుతోడే యంత్రాలు విరివిగా ప్రచారంలోనికి లేబడుతున్నై. ఎంత పొడవు కావాలంటే అంత పొడవు పడుగు వీటిమీద పోసుకోవటానికి వీలుంది. ఇంత పెద్ద పొడవు పడుగులను చుట్టటానికి పడుగు దోనెల ఏర్పాటు యింత పొడవాటి గుడ్డను చుట్టటానికి వీలయిన గుడ్డ దోనెలుకూడా ప్రవేశ పెట్టబడుతున్నై. ఈ నూతన పరికరాల వల్ల చేనేత పరిశ్రమలో వేగం హెచ్చింది. పెద్ద పెద్ద పడుగులను సరిచేసే ప్రక్రియలు కూడా చేనేత పరిశ్రమలో ప్రవేశ పెట్టటానికి ప్రయత్నాలు సాగుతున్నై. ముతాకు నూలును చిలపలనే గంజిపెట్టి పడుగు తోడి నేస్తున్నారు.

సెస్సు ప్రణాళికల ద్వారా శ్రమదానం చేస్తున్న సహాయంవల్ల నయితేనేమి, చేనేత పారిశ్రామికులలో కలిగిన జాగృతివల్లనైతేనేమి చేనేత పరిశ్రమలో క్రొత్త సమూనాలు సర్వత్రా వ్యాప్తిలోకి వచ్చినవి. అన్నింటికంటే ముఖ్యమైనది మిల్లువస్త్రాల పోటీ కావటంచేత ఈ పోటీని ఏదో ఒకవిధంగా ఎదుర్కొనకలిగితే తప్ప తనకు మనుగడ లేదని చేనేత పారిశ్రామికుడు గుర్తించాడు. వేగంలో యంత్రాన్ని తాను అందుకోలేడు. కాని కళాక్రమాలయానికి శ్రీ వెంకటలక్ష్మయ్య (గ్రామాధికారి) గారిచే ఫిబ్రవరి 9 వ తేదీన ప్రారంభోత్సవము జరిగినది. అందులో 20 మంది స్త్రీలు శిక్షణ పొందటానికి తగిన ఏర్పాట్లు గావింప బడినవి. సాధనా మందిరం (బొల్లారం) వారి అధ్వర్యమున హస్తకళ పేటలో ఈ శిక్షణ శిబిరం మూడు మాసముల పాటు నిర్వహింపబడును.

రాజధాని వార్తలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

చెన్నారెడ్డి వర్గం వారు కాంగ్రెసు నుంచి విడిపోవలానికి నిర్ణయించినందుకు హర్షాన్ని ప్రకటిస్తూ భారతీయ లిబరల్ పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటన చేశారు.

ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం వార్షిక సభలు ఫిబ్రవరి 16, 17 తేదీలలో జరుగుతాయి. 17 వ తేదీ నాడు రామ్‌కోటిలోని తిలక్ స్మారక భవనంలో బహిరంగసభ జరుగుతుంది.

* * *

హిమాయత్‌నగర్‌లోని ఉర్దూ హాలులో ఫిబ్రవరి 15 వ తేదీనాడు గాలిబ్ దినోత్సవం జరపబడుతుంది. ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమై రాత్రి కవి సమ్మేళనంతో ముగుస్తుంది.

o o o

నిజాంకాలేజి, ఆలియా స్కూలు పూర్వ విద్యార్థి సంఘం సర్వసభ్య సమావేశం ఫిబ్రవరి 15 వ తేదీ సాయంకాలం 5 గంటలకు సంఘాధ్యక్షుడు నవాబ్ జైన్ యార్ జంగ్ నివాసంలో జరుగుతుంది.

o o o

ప్రథమ చికిత్స శిక్షణ కోర్సులో రెండవ జట్టు శిక్షణ ఫిబ్రవరి 8 వ తేదీ నాడు చిక్కడపల్లిలోని సాంఘిక విద్యా కేంద్రంలో ప్రారంభించబడింది.

కౌశలంద్వారా యంత్రముపై నడిచిపోగల శక్తి తనకు ప్రసాదించబడుతుందని గ్రహించాడు. అతని మనస్సు మేలు కొన్నది. అతనిలోని కల్పనాశక్తి ఆదిశేషుని వలె వేయ పడగలు విప్పింది. చేనేత వస్త్రాలు ఆంధ్రదేశములోని ప్రతి చేమగ్గము మీద సౌందర్యాలు ఎగబోస్తూ తయారవుతూనున్నై. నిజంగా మిల్లు బట్టలపోటీ యేలేక పోయినట్లయితే చేనేతకళాలక్ష్మి యీ విధంగా ప్రతి వస్త్రకారుని కుటీరంలోనూ నివాస యోగ్యరచు కొనేది కాదు. ఒక విధంగా చూస్తే చేనేత పరిశ్రమ కళామయంగా సర్వత్రా వ్యాప్తి పొందటానికి మిల్లు వస్త్రాల స్పర్ధయే ప్రధాన హేతువని అంగీకరించక తప్పదు. యంత్రముల అసుర శక్తిని చేనేత పరిశ్రమ సౌందర్యాసీమలో శాంతి పథంలో అనాయాసంగా జయించగలుగుతుంది. ఈ విజయ యాత్రలో ఆంధ్రదేశ మంతటా వెలసిన చేనేత కేంద్రాల్లో నాజూకైన రకరకాల, రంగురంగుల బుటా చీరెలూ, పేటు చీరెలూ, ధోవతులూ, తుండు గుడ్డలూ, పర్టింగులు, కోటింగులు, పై, డై చీరెలు, రవికెగుడ్డలు, గృహాలంకరణ వస్త్రాలూ, దువ్వట్లూ మొదలైనవి అతిలోక సుందరంగా తయారవుతున్నై. పొందూరులో అతి సన్న రకం కుప్పడం చీరెలు, హాయనరావు పేటలో అందమైన అద్దకం చీరెలు, పొన్నూరులో 100,150 నెంబరు నాణ్యమైన ధోవతులు, ఏలూరులో బెడ్‌షీట్లు, తెలుపులోను పెడన, బందరులలో ప్రశస్తమైన 60, 80 నెంబరు చీరెలు. కలంకారీ వస్త్రాలు గుంటూరులో గుంటూరు చీరెలని పేరు పొందిన సన్న రకం చీరెలు చీరాలలో పై అండ్ డై చేనేత కళకు మూలకారణమైన హోసియరీ సమాళ్ళు, కొవ్వూరులో నాణ్యమైన పర్టింగులు, పట్టెమార్పు వస్త్రాలు మూధవరం, పుల్లంపేటలలో నవనాగరికమైన చీరెలు, నారాయణవరంలో మిక్కిలి సన్నని ధోవతులు, ఎమ్మిగనూరులో నాణ్యమైన బెడ్‌షీట్లు, పర్టింగులు, దోమతెరలు, తుండుగుడ్డలు, ఆదోనిలో మన్నికగల జంపఖానాలు, ధర్మవరం, రాప్తాడి, పెద్దాపురం, సామర్లకోట, వేట్లపాలెంలలో రకరకాల పట్టు చీరెలు, తల పాగాలు, రవికల గుడ్డలు, ఉప్పాడలో బుటా చీరెలు తయారవుతున్నై.

చేనేత పారిశ్రామికులలో కలిగిన ఈ కళా చైతన్యం చేనేత పరిశ్రమకు వినియోగదారుల ఆదరాభిమానాలను సంపాదించి పెట్టటంలో నిస్సంకోచంగా తోడ్పడగలదు.

వరంగల్‌లో చెడుగుడు పోటీలు

వరంగల్, ఫిబ్రవరి 9

వరంగల్ తూర్పుకోట ప్రాంతంలో జయప్రకాశ్ క్లబ్ అధ్వర్యాన కబడ్డీ ఇంటర్ టోర్నమెంట్సు జరిగినవి. ఆటలలో విజయం పొందినవారికి గుమస్తా సంఘ కార్యదర్శి శ్రీ అరుసం కొమరయ్య బహుమతులు పంచిపెట్టినారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు శ్రీ ఏసిరెడ్డి రామలింగంగారు అధ్యక్షత వహించారు.

తర్వాత శ్రీ నలివెల మొగిలయ్య బృందంవారు "రాణి రుద్రమదేవి" బుర్రకథ చెప్పారు. పి. యస్. పి. వార్డు కార్యకర్త శ్రీ వీరస్వామి ధర్మవారాలు అర్పించారు. దాదాపు 600 మంది శ్రీ పురుషులీసభలో పాల్గొన్నారు. (స్వ. వి)

o o o

స్థానిక సర్వోదయ సంఘంవారు నిర్వహిస్తున్న సేల్సు పాపులో దొంగలు పడి దాదాపు రు. 151 విలువచేసే వస్తు సామగ్రిని అపహరించినారని తెలుస్తున్నది. (స్వ. వి)

శ్రీ జె. వి. నరసింగరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మాత్యులు శ్రీ జె.వి. నరసింగరావుగారు ఫిబ్రవరి 13 వ తేదీ రాత్రి 9-25 గం జైలుదేరి బెల్లంపల్లి, కడం, నిర్మల్, స్వర్ణప్రాజెక్టు స్థలం పర్యటించి తిరిగి 15 వ తేదీ మ 12-30 గంటలకు హైదరాబాద్ వస్తారు.

రెడీమేడ్ చేనేత దుస్తులు మీకు ఏరకంలో కావాలంటే అదరకంలో మావద్ద దొరుకును-నేడే కొనండి

N. G. DRESSES
SECUNDERABAD

హెచ్. ఓ. మార్కెట్ స్ట్రీట్, సికింద్రాబాద్
బ్రాంచ్: నాంపల్లి స్టేషన్ ఎదుట, హైదరాబాద్
(Jamsheed)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగు ఇంజనీరు,
పి.డబ్ల్యు.డి. యం.ఐ.పి.—టి—
గారి కార్యాలయము, హైదరాబాదు.

ప్రకటన తేదీలో మార్పు

హైదరాబాదు జిల్లా తాండూరు తాలూకాలోని జూటుపల్లి ప్రాజెక్టు నిర్మాణము కొరకు 9-1-59 తారీఖు టిట్ రెండర్ నోటీసులో టెండర్లు 10-2-59 వరకు స్వీకరింపబడునని ప్రకటింపబడియుండెను. అట్టి తేదీ యిప్పుడు 28-2-59 3 గంటల వరకు పొడిగింపబడినది.

టెండరు పత్రములు 16-2-1959 నుండి ఆఫీసు పనిచేయు కాలములో గవర్నమెంటు సెలవులుతప్ప ఏ రోజైనను పొందవచ్చును.

(సం) పి. యన్. రెడ్డి,
సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., యం.ఐ. పి.—టి—
సర్కిల్—హైదరాబాద్,—4.

9వ దిగ్విజయ వారం!
సెసిల్ బి. డీమిల్ సమర్పించు
ది టెన్ కమాండ్‌మెంట్స్
"THE TEN COMMANDMENTS"
ప్లాజా (PLAZA) సికింద్రాబాద్ ఫోన్: 65555

మీ గృహాలకుగాని, ఆఫీసులకుగాని బహు శ్రేష్ఠమైన
ఉక్కు ఫర్నిచరు
ఆల్విన్
కొత్త కొత్త డిజైన్లలో మీకు నచ్చిన
టేబుల్సు, కుర్చీలు మొదలైనవి సరసమైన
ధరలకు దొరుకును
పూర్తి వివరాలకు:
హైద్రాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్
లిమిటెడ్
సనత్‌నగర్, హైదరాబాద్-16.

12 వ సంయుక్త వారము
పాపారావు: శేఖర్ లేడు! శేఖర్! అమ్మాయికి ఫోను చేస్తున్నాడు వాడు మన అమ్మాయిని ప్రేమిస్తున్నాడట, ప్రేమిస్తున్నాడు.
ఫోనులో: అన్నా! సరూ! మీ అమ్మా నాన్నా అక్కడే తిష్ఠవేసుకుని కూర్చున్నారా! యీ ముసలివాళ్ళు యింతే సరూ! సరిగ్గా సమయానికి పానకంలో పుడకలా వస్తారు.
పాపమ్మ: మనం ముసలి వీసుగుడమ! వాడెంత పొగరు?. చిన్నారా? చిన్నారా?

అన్నపూర్ణా వారి
మాంగల్యబలం
తా॥ సావిత్రి, రాజసులోచన, కన్నాంబ, నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి, సూర్యకాంతం, రమణారెడ్డి.
దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు.
నిర్మాత: డి. మధుసూదనరావు
ప్యాలెస్ హైదరాబాద్ | అజంతా సికింద్రాబాద్ | రామా వరంగల్
ఆటల సమయాలు: 2-15, 6-00, 9-30
(TRUPIX) — నవయుగ రిలీజ్ —

విజయవంతమైన 4వ సంయుక్త వారం
విజయ ప్రొడక్షన్స్ వారి
అప్పుచేసిపప్పుకూడు

ఎస్. వి. రామారావు, జమున, జగ్గయ్య, సావిత్రి, రంగారావు, రేలంగి, గిరిజ
ఇ. వి. సరోజ డాన్సు గేదారర్‌లో
సాగర్ హైదరాబాద్ | హైదరాబాద్ సికింద్రాబాద్ | మార్కండేయ వరంగల్
ఫిబ్రవరి 15 వరకు మధ్యాహ్నం 2-30 గంటలకు
సాగర్ హైదరాబాద్‌లోను, మార్కండేయ వరంగల్‌లోను
ప్రత్యేక మ్యాటినీ గలదు
(TRUPIX) —విజయ రిలీజ్—

నేడే చూడండి! నవ కెరటం వారి నేడే చూడండి!!
కాలాపాని

దేవానంద్, మధుబాల, నళినీజయవంత్, కిషోర్ సాహు, నజీర్ హుసేన్, సప్రూ, ముక్రీ, ఆగా
దర్శకత్వం: రాజ్ ఖోస్లా | సంగీతం: ఎస్. డి. బర్మన్ | పాటలు: మజరూహ్
రాయల్ హైదరాబాద్ | లిబర్టీ హైదరాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30
(Trupix) — శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్ —

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.

గురువారం 12-2-59

సన్న బియ్యం	68-0-0	74-0-0
" " కొ॥	57-0-0	62-0-0
దొడ్డు బియ్యం	52-0-0	58-0-0
బియ్యం అక్కుళ్లు	53-0-0	54-8-0
1) సెం. బియ్యం	54-0-0	56-7-0
తెల్ల జొన్నలు	42-10-0	48-12-0
చట్టి "	39-0-0	—
పచ్చ "	87-8-0	89-0-0
పసుపు "	48-0-0	62-0-0
కందులు	70-0-0	74-0-0
ఎర్రకందులు చి॥	58-0-0	62-2-0
పెసలు	58-8-0	61-4-0
మినుములు	57-11-0	58-2-0
శనగలు	66-8-0	68-8-0
ఉలవలు	35-8-0	37-0-0
నువ్వులు	48-0-0	52-0-0
మిర్చి	130-0-0	175-0-0
చింతపండు	62-0-0	71-0-0
ఉల్లిగడ్డ	16-0-0	21-8-0
గోధుమలు	85-0-0	89-0-0
ఎర్రగోధుమలు	75-0-0	77-0-0
కుసుమలు	54-0-0	55-0-0
నువ్వులు	85-0-0	103-0-0
ఇలాతిపలుకు చి॥	57-0-0	61-0-0
ఇలాతిపలుకు పె॥	87-0-0	88-0-0
అమిదాలు	62-4-0	—
పత్తిగింజలు	39-8-0	40-8-0
నూనె 12 సే॥	16-0-0	—
కందిపప్పు పె॥	88-0-0	94-0-0
కందిపప్పు చి॥	80-0-0	85-0-0
మినపపప్పు	75-0-0	78-0-0
పెసరపప్పు	80-0-0	90-0-0
శనగపప్పు	84-0-0	85-0-0
సిరశనగపప్పు	98-0-0	98-0-0
లంకపప్పు	77-0-0	78-0-0
ధనియాలు	88-2-0	105-0-0
యిలాతికాయ	61-0-0	68-0-0

వెండి, బంగారం

(దెబ్బడ భూమయ్య నారాయణ దుకాణం)

వెండి, బంగారం నగలవర్తకులు

సిద్దిఅంబర్ బజార్, హైదరాబాద్

తేజాపు బంగారం	117-50
కిసాన్ మార్క్ బిల్లలు	117-75
వెండి తు॥ 100 కి	196-50
వెండి తు॥ 1 కి	1-99
నవరత్న	74-50

శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధన మహోత్సవ సభలు

ఖమ్మంమెట్టు జిల్లాలో

ఇల్లెందు, ఫిబ్రవరి 10

ఇల్లెందు (సింగరేణి కాలరీస్) లో 34 సంవత్సరములనుండి శ్రీ త్యాగరాజ స్వామివారి ఆరాధన మహోత్సవ సభలు జరుగుచున్నవి. మన దేశమున అన్ని విద్యలయందు విద్వాంసుడైన వారు పాల్గొను సంస్థ ఇది యొక్కటేనని చెప్పవచ్చును. రైలు స్టేషనుకు సమీపంగా వాగు ఒడ్డున సుమారు 1000 గజముల స్థలములో స్వామివారి మందిరమును నిర్మించి అందులో ఉత్సవాలు జరుపబడినవి.

ఈ సంవత్సరము పుష్యబహుళ పంచమి (29-1-59) గురువారము మొదలు బహుళ నవమి (2-2-59) సోమవారము అయిదు రోజులు గాయత్రి పీఠాధిపతులగు శ్రీ శ్రీ విద్యాశంకర భారతీస్వామి (పూర్వాశ్రమంలో రాళ్ళబండి సీతారామశాస్త్రిగారు, అడ్వకేట్, బందర్) వారి అధ్యక్షతన సభలు అతి వైభవముగా జరిగినది. శ్రీ స్వామివారు సంగీత మునందు కూడా మంచి రసజ్ఞులు. వారి ఉపన్యాసములు సభ్యులను ఆకర్షించినవి.

శ్రీ శ్రీ శాశ్వతేంద్ర సరస్వతీస్వామి (పూర్వాశ్రమంలో గూడపర్తి వెంకటశాస్త్రి గారు ముంగండ, తూర్పుగోదావరి జిల్లా) వారు కూడా ఉత్సవ సభలకు దయచేసిరి. వీరు ఆంధ్రం లోను, ఆంగ్లం లోను, హిందీ, సంస్కృతాలలోను చక్కగా ఉపన్యసించ గలరు. వీరు నలుబది సంవత్సరములు హిమాలయ ప్రాంతమున గడిపిరి. వీరికి సంగీతము నందు మంచి రసజ్ఞత కలదు. తులసీదాసు రామాయణం నుంచి ఉదాహరణలు మేళవించి ధర్మోపన్యాసము లొనంగిరి. శ్రీ స్వామి వారు త్రిభువన శతకము, హిమాలయ వర్ణనము, వైరాగ్యము, నీతి, అష్టాంగ యోగము మొదలైన శీర్షికలలో పద్యకావ్యములు రచించిరి.

జరిగిన కార్యక్రమాలు

నిత్యమును శ్రీ భైరవభొట్ల సుబ్రహ్మణ్యం గారు, శ్రీ వంగర కృష్ణమూర్తి గారు పూజాదికములను, శ్రీ పయిడిమర్రి మృత్యుంజయ శాస్త్రిగారు పారాయణాదికములను, శ్రీ మర్రూరి రాజేశ్వరావధానులు, శ్రీ మారేపల్లి సత్యనారాయణావధానులు గార్లు వేదపారాయణమును గావించిరి. ప్రాతఃకాలమునందు షేక్ మియా బృందం వారి నాగస్వర వాద్యగానము జరిగింది.

సంగీత సభలు

విజయవాడ వాస్తవ్యులు శ్రీ చిలకలపూడి వెంకటేశ్వరశర్మగారు రెండు గంటలకాలము గానముచేసి శ్రోతలను తన్మయులగావించిరి.

"ఎందరో మహానుభావు" లను శ్రీ త్యాగరాజస్వామి వారి కృతిని అధిలోపము కలుగకుండుటయు విభజించి భావములు వ్యక్తమగునటుల చక్కగా, మంచి సమర్థతతో గానము చేసిరి.

శ్రీ మంగిపూడి రామలింగశాస్త్రి గారు హిందూస్థానీ బాణీలో భక్తి మార్గమున గానముచేసి సంగీత ప్రియో జనమును నిరూపించిరి. వీరిది కొప్పూరు కేంద్ర ప్రభుత్వమువారు వీరికి గ్రాంటునుకూడా ఇచ్చుచున్నారు.

శ్రీ కోటమూర్తి శంకరశాస్త్రి (కంఠంమెట్టు) గారి గానము సర్వులను ఆకర్షించినది. వీరు ఆలిండియా రేడియో గాయకులు కూడాను. ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు.

శ్రీ పోలవరపు రామచంద్రరావు (విజయవాడ) ఎడ్వకేటుగారి వేణుగానము శ్రోతల నానందాబ్ధి నోలలాడించింది. చక్కని పురాణము చక్కని నాదము మొదలయిన సుగుణములతో శ్రావ్యముగా గానము చేసిరి.

శ్రీ యు. యస్. బాలసుబ్రహ్మణ్య శర్మసభలో రాగంగంభీరవాణి అయినది నిజముగా వారిది గంభీర వాణియే. "నిన్నుకోరి" అనుమోహన రాగ వర్ణముతో గానసభను ప్రారంభించిరి. కీర్తనకు స్వరము వేయుటలో వారిని స్వరసింహు లనవచ్చును.

శ్రీ షేక్ కబీర్, శ్రీ సుసర్ల నరసింహశాస్త్రిగార్ల ఫిడేలు ప్రవీణవాద్యము గానసభలకు వన్నె తెచ్చినది. ఉభయులునుప ప్రసిద్ధులు, సమర్థులూ.

శ్రీ సహదేవ రాధాకృష్ణరాజు, శ్రీ కొలిపక్క వేంకటేశ్వర్లు, శ్రీ గంధం శ్రీరాములు, శ్రీ అన్నావధ్ధుల రామమోహనశర్మ, యే పూరు మధురకవిగార్లు సభలకు మృదంగ వాద్యముల ననుష్ఠించిరి.

హరికథలు

శ్రీ పంచాగ్నుల విశ్వనాథశర్మ, శ్రీ సోమరాజు సీతారాం భాగవతారు, శ్రీ లంకా వెంకటసుబ్బయ్య, శ్రీ జూటూరు రామదాసుగార్లు హరికథా కాలక్షేపములు చేసిరి. భక్తిరసమున హరికథా కాలక్షేపములు పండిత పామరులను అందరికిని ఆనందము కలుగజేసినవి.

తరంగ కాలక్షేపములు

శ్రీ రాయిలి పిచ్చయ్య, శ్రీ చిట్టా సూర్యనారాయణగార్లు తరంగములను మంచి పట్టుగా గానముచేసిరి. పల్లవి పద్ధతులనుకూడ ప్రదర్శించిరి.

బందరు వాస్తవ్యులు శ్రీ బొడ్డపాటి ఉమామహేశ్వరరావు, శ్రీ కొండవల్లి బాలకృష్ణశాస్త్రిగార్లు సంగీతముతో మేళవించి తరంగములను శ్రావ్యముగ గానము చేసిరి.

శ్రీ విస్సావధుల యజ్ఞనారాయణ శర్మగారు అష్టపదులను శ్రావ్యముగ గానముచేసిరి.

నాట్యములు

కొత్తగూడెం కాలరీస్ మేనేజరుగారి పిల్లలు కుమారి మణిమోహన్, కుమారి ఇందుమోహన్, కుమారి సరళల నాట్య ప్రదర్శనలు ప్రేక్షకుల నాకర్షించినది.

శ్రీ వేదాంతం వీర రాఘవయ్య, శ్రీ వేదాంతం రామశేషు, శ్రీ చింతా సీతారామాంజనేయులు, శ్రీ భాగవతుల రాజేశ్వరశర్మ, శ్రీ జ్యోస్యుల కృష్ణమూర్తిగార్లు గొల్ల కలాపమును, భామ కలాపమును ప్రదర్శించిరి. అందు దశావతారములను, రామ పట్టాభిషేకమును, బాల గోపాల తరంగమును కూడా ప్రదర్శించిరి.

ఈ విధముగా సంగీత సభలు, హరికథలు, పండితోపన్యాసములు, విద్వత్కవుల కావ్యగానములు సభలనుగురించి శ్రీ కార్యదర్శి, శ్రీ గొట్టుపర్తి సుబ్బారావుగారు ప్రశంసాపూర్వకంగా సంగీత ఉపన్యాసములు మొదలయిన దానితో అయిదు రోజులు నుండి కార్యక్రమము విరామములేక యుండెను. ఇల్లెందు ప్రజలందరును తమ ఇతర పనులను మానుకొని సకాలమునకు దయచేసి సభలను జయప్రదము గావించిరి.

---ఒక విలేఖరి.

మానుకోట గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

మానుకోట తాలూకా పెనుగొండ గ్రామంలో 28 29,30 తేదీలలో బ్లాక్ డెవలప్‌మెంట్ వారిచే నిర్వహింపబడిన, గ్రామనాయకుల శిక్షణ శిబిరానికి శ్రీ జన్నారెడ్డి మన్‌మోహన్ రెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు.

వ్యవసాయం, పశుపోషణ మొదలైన విషయాలలో 50 మంది రైతులకు శిక్షణలు యివ్వబడినవి. ఈ సందర్భములో, ఆటల పోటీలు వినోద కార్యక్రమములు, సినిమా ప్రదర్శనములుజరిగాయి. పోటీలో గెలిచిన వారికి బహుమతులు పంచిపెట్టబడినవి. బి.డి.ఓ. గారు శిక్షకుల నుద్దేశించి మాట్లాడుచు వారు ఇతరులకు మార్గదర్శకులుగా మెలగాలని ఉద్బోధించారు. శ్రీ కె.సాయన్న గారి వందన సమర్పణతో కార్యక్రమాలు ముగిసినవి.

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Press Mukarramjahi Road Hyderabad, Editor: K. S. Subrahmanyam.

సోషలిస్టు సంధానే అనుసరిస్తారట

కొత్త పార్టీ లక్ష్యాలపై శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 12

కాంగ్రెస్ నుంచి విడిపోయిన తిరుగుబాటుదారులు ఏర్పరచుకొన్న కొత్త రాజకీయ పార్టీ "సోషలిస్టు, ప్రజాస్వామిక" విధానాన్ని అవలంబించగలదని డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

ఆంధ్ర ప్రదేశ్ డెమోక్రాటిక్ వర్కర్ల మహాసభ అనే పేరుతో మాజీ తిరుగుబాటుదారులు ఈ రోజు ఉదయం ఇక్కడ జరుపుకొన్న సభకు శ్రీ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. మన దేశ ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు, లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని దేశమంతటా సోషలిస్టు, ప్రజాస్వామిక వర్గాలమధ్య ఐక్యతను సాధించటానికి ఈ నూతన పార్టీ శక్తి వంచన లేకుండా కృషి చేయగలదని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని సుస్థిరం చేయటమనే అతికష్ట సాధ్యమైన పనిని నిర్వహించడంలో రాష్ట్ర ప్రజలు, ప్రత్యేకించి అభ్యుదయాన్ని కోరే రాజకీయ పార్టీలు ఈ కొత్త పార్టీతో సహకరించాలని ఆయన కోరారు.

తాము కాంగ్రెస్‌లోనుంచి విడిపోవటానికిగల కారణాలను సుదీర్ఘంగా వివరిస్తూ శ్రీ చెన్నారెడ్డి "1955 మధ్యకాల ఎన్నికల సమయంతో ఐక్య కాంగ్రెస్ సంఘటన ఏర్పడినప్పుడు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని సుస్థిరం చేయటానికి మంచి అవకాశాలు ఉండేవని అన్నారు. కాని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం సంస్థలో ప్రజాస్వామ్య శక్తులను ఇముడ్చుకోలేక పోయారు. ఈ పరిస్థితిని పి. సి. సి. లో సంజీవరెడ్డి గ్రూపు జాతీయ ప్రయోజనాలు దెబ్బతిన్నా లెక్క చేయక తమ సంకుచిత తాత్కాలిక ప్రయోజనాల కోసం వినియోగించు కొన్నారు." అని ఆయన అన్నారు. 1955 మధ్య కాల ఎన్నికల సమయంలో చేసుకొన్న ఒప్పందం అన్ని విధాలా ఉల్లంఘించబడింది అని ఆయన అన్నారు.

పార్టీలో ప్రజాస్వామ్యం నశించినది. తత్ఫలితంగా పార్టీ బయట కూడా ప్రజాస్వామ్యం దెబ్బతిన్నది. ఈ పరిస్థితి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిర్లక్ష్యవైఖరి వల్ల మరింత దిగజారి పోయింది అని ఆయన అన్నారు.

ఆరోపణలు

రాష్ట్ర మంత్రివర్గంలో అవినీతి ప్రబలినదని, పరిపాలనా వ్యవహారాలలోను, న్యాయశాఖవ్యవహారాలలోను, మంత్రివర్గం అనవసర జోక్యం కలుగజేసుకొంటున్నదని, అధికారవర్గానికి మెజారిటీ లభించని సహకారసంఘాలు, స్థానిక సంస్థలు అణచివేయబడు తున్నాయని శ్రీ చెన్నారెడ్డి ఆరోపించారు.

భూసంస్కరణలు, యూనివర్శిటీ సవరణ బిల్లు లాటి ప్రధానమైన విషయాలను కూడా ఎంతో నిర్లక్ష్యంగాను, గ్రూపు ప్రయోజనాల దృష్టితోను చూడటం జరిగిందని ఆయన అన్నారు. ఇస్తు సర్వేసుల జాతీయకరణ పథకాన్ని అమలుపరచటంలో విచక్షణ చూపబడిందని కూడా ఆయన అన్నారు. కాంగ్రెస్‌లో కొత్త సభ్యులను చేర్పించినట్టు, జిల్లా, తాలూకా కమిటీల ఎన్నికలు జరిపించినట్టు చేయబడిన తతంగమంతా వట్టి "బూటకం" అని, పార్టీలో కీలక స్థానాలన్నీ స్వలాభాపేక్షాపరుల చేతుల్లో చిక్కిపోయాయని ఆయన అన్నారు.

తిరుగుబాటు దారులు అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి మళ్ళీ ఎన్నికలలో పోటీ చేయాలన్న విషయాన్ని ప్రస్తావించి ఐక్య కాంగ్రెస్ సంఘటన పేరు మార్చినవారు ముందు రాజీనామా ఇవ్వాలని, వారికి అధికారంలో ఉండటానికి నైతికబలం ఏమాత్రం లేదని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

విధానాలు

తర్వాత శ్రీ చెన్నారెడ్డి ప్రస్తుతం ప్రజల నెదుర్కొంటున్న కొన్ని ముఖ్య సమస్యలను ప్రస్తావించి వాటిపట్ల తమ పార్టీ అనుసరించే విధానాన్ని వివరించారు. భూదాహంగురించి ప్రస్తావించి సాంఘిక ప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుత భవిష్యత్ కమతాలకు వెంటనే గరిష్ఠపరిమితిని నిర్ణయించి అమలు పరచాలని ప్రకటించారు. ఇతర ఆదాయాలకు కూడా మూడవ ప్రణాళిక ముగిసేలోగా గరిష్ఠపరిమితిని నిర్ణయించి అమలు పరచాలని ఆయన అన్నారు.

శ్రీ చెన్నారెడ్డి పేర్కొన్న ఇతర విషయాలు ఈ విధంగా ఉన్నాయి: గరిష్ఠ, కనీస ఆదాయాల మధ్య పది, ఒకటి నిష్పత్తిని మించి వ్యత్యాసం ఉండకుండా ఆదాయాలను పంచటం, ఉమ్మడి సహకార వ్యవసాయం విషయంలో బలప్రయోగం చేయక తమ ఇష్టంతో వచ్చిన వారితోనే సహకార వ్యవసాయం ప్రారంభించటం, బంజరు భూములను, భూదాన్ యజ్ఞోద్యమం ద్వారా లభించినభూములనుగిట్టుబాటు కమతాలప్రాతిపదికపై భూవసతిలేని పేద కార్మికులకు పంచటం; వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేటట్టు, పనియోగదార్లకు సరసమైన ధరలకు వస్తువులు లభించేటట్టు చర్యలు గైకొనటం.

మద్యనిషేధాన్ని గురించి ప్రస్తావిస్తూ అది పూర్తిగా విఫలమవటమే గాక అనేక చర్యలకు దారితీయటం కూడా జరిగిందని, అందుచేత రామమూర్తి కమిటీ సిఫార్సులను అమలు పరచటం మంచిదని శ్రీ చెన్నారెడ్డి అభిప్రాయపడినారు

తీర్మానాలు

కాంగ్రెస్ నుంచి విడిపోయి కొత్త పార్టీ స్థాపించు కోవటానికి ఫిబ్రవరి 2వ తేదీన తిరుగుబాటు వర్గం తీసుకున్న నిర్ణయాన్ని ధృవపరుస్తూ మహాసభ ఒక తీర్మానం చేసినది. ఈ కొత్త పార్టీకి "డెమోక్రాటిక్ పార్టీ" అని తీర్మానం నామకరణం కూడా చేసినది.

మరొక తీర్మానంద్వారా పార్టీ ఎన్నికలు (సంవత్సరం లోగా జరగాలి) జరిగేవరకు ఒక అడ్‌హాక్ కార్యవర్గాన్ని కో-ఆప్ట్ చేసుకొని పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించటానికి సారథ్య సంఘానికి అధికార మివ్వబడింది. జనరల్ కౌన్సిల్, జిల్లాలఅడ్‌హాక్ కార్యవర్గాలు, జిల్లా కౌన్సిళ్ళ తదితర సబార్డినేట్ కమిటీల నిబంధనలను రూపొందించటానికి కూడా ఈ అడ్‌హాక్ కార్యవర్గానికి అధికార మివ్వబడింది.

పార్టీ నియమావళిని సిద్ధపరచి, దానికి జనరల్ కౌన్సిల్ ఆమోదాన్ని పొందిన తర్వాత వివిధ కమిటీల ఎన్నికలు జరిపించాలని కూడా తీర్మానం అడ్‌హాక్ కార్యవర్గాన్ని ఆదేశించినది

నుద్యాల శాసన సభ్యుడు శ్రీ బి రామిరెడ్డి, మచిలీపట్టణం శాసనసభ్యుడు శ్రీ కె రమణయ్యనాయుడు, "జమీన్ రైతు" సంపాదకుడు శ్రీ ఎన్. వెంకటరామా నాయుడు, ఎగువసభ సభ్యుడు (వైజాగ్) శ్రీ సి. హెచ్. రంగారావు నాయుడు గార్ల మృతి పట్ల మహాసభ సంతాపాన్ని ప్రకటించినది.

కొత్త పార్టీ విధానాన్ని గురించి సారథ్య సంఘం నేడు చేసిన ప్రకటనలో పార్టీ లక్ష్యం పౌరులందరికీ స్వాతంత్ర్యం సమానావకాశాలు కల్పించటం ద్వారా స్వతంత్ర, ప్రజా స్వామ్య, చట్టబద్ధమైన శ్రేయోరాజ్యాన్ని, కిసాన్ మజ్దూర్ ప్రజా రాజ్యాన్ని స్థాపించటమే నని తెల్పబడింది.

ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఈ పార్టీ ప్రజాస్వామ్య, అహింసాయుత, శాంతియుత, చట్టబద్ధమైన పద్ధతులను, మార్గాలను అవలంబిస్తుందని, ఈ పార్టీ సర్వమానవ సమానత్వంలో, సౌభ్రాతృత్వంలో విశ్వాసం కలది గనక జాతి, కుల, మత విచక్షణ లేకుండా అందరి సహకారాన్ని, సహాయాన్ని స్వీకరించగలదని ప్రకటించబడింది.

ఆహార ధాన్యాల వ్యాపారం

(1వ పేజీ తరువాయి)

ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న చర్యలేవీ ధరలను తగ్గించలేకపోయినాయని, డాక్టర్ కుంజ్రూ, సెట్టినాలు చేసిన విమర్శకు సమాధానమిస్తూ, శ్రీ జైన్, ధరలను అదుపులోకి తీసుకురావటానికి ప్రభుత్వం తన శక్తి నంతనీ వినియోగిస్తున్నదన్నారు.

దిగుమతి చేసుకోబడిన గోధుమలు మణుకు 15,16 రూపాయల చొప్పున సరస ధరల దుకాణాల ద్వారా వాడకందారులకు విక్రయింపబడుతున్నదని, ఆ గోధుమలలో కొంత భాగం హోడకందారులు కొని, తిరిగి అమ్మటం ద్వారా చీకటి బజారులోకి వెళుతున్నదని తాను భావించటం లేదని, అలా అమ్మబడిన అదేమీ అంత పెద్ద మొత్తంగా ఉండి ఉండదని తెలుపుకూ, దేశంలోని 48 వేల సరస ధరల దుకాణాలకు 36 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు మాత్రమే కేంద్ర నిలవల నుంచి సరఫరా చేయబడినాయని శ్రీ జైన్ వెల్లడి చేశారు.

రైల్వేశాఖచే రచయితల సంఘాల ఏర్పాటు

వివిధ భాషలలోని ఉత్తమ గ్రంథాలను నిర్ణయించటానికి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

తమ తమ ప్రాంతీయ భాషలలో ఉన్న కనీసం 100 ఉత్తమ గ్రంథాల జాబితా లైనా తయారు చేసేనిమిత్తం వివిధ భాషలకు సంబంధించిన రచయితల సంఘాలను నెలకొల్పటానికి రైల్వే శాఖ నిర్ణయించుకున్నట్టు కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు రాజ్యసభలో వెల్లడి చేశారు.

పై గ్రంథాలు రైల్వే పుస్తకశాలలోను, రైల్వే స్టేషన్‌లలో నెలకొల్పబడే గ్రంథాలయాలలోను ఉంచబడతాయి.

సాహిత్య రంగంలో సిద్ధహస్తులుగా పరిగణింపబడే వ్యక్తులతో ప్రసంఘాలు ఏర్పాటు చేయబడతాయని కూడా శ్రీ జగ్‌జీవన్ రామ్ అన్నారు.

మలయా ప్రధాని రాజీనామా కారణం

మిశ్రమ పార్టీలో చీలికలు వచ్చే సూచనలు కానవచ్చాయట

సింగపూర్, ఫిబ్రవరి 11

మలయా ప్రధాని టంకూ అబ్దుల్ రెహమాన్ రాజీనామా ఇవ్వటానికి మంత్రి వర్గాన్ని నిర్వహిస్తున్న మిశ్రమ పార్టీలో చీలికలు ఏర్పడే సూచనలు కానరావటమే కారణమని "స్ట్రెయిట్స్ టైమ్స్" పత్రికలో వెల్లడించబడిన ఒక వార్తనుబట్టి తెలుస్తున్నది.

రెహమాన్ స్వంత పార్టీ అయిన మలయన్ నేషనల్ ఆర్గనైజేషన్, మలయన్ చైనీస్ అసోసియేషన్, మలయన్ ఇండియన్ కాంగ్రెస్ పార్టీలు కలిసి ఈ మిశ్రమ పార్టీ ఏర్పడినది.

రాబోయే ఎన్నికల్లో మిశ్రమ పార్టీలోని కొన్ని ముఖాలు సీట్లకోసం కొట్లాట ప్రారంభించవచ్చునని భయపడుతున్నానని "స్ట్రెయిట్స్‌టైమ్స్" విలేఖరితో జరిపిన సంభాషణలో శ్రీ రెహమాన్ అన్నారు.

పాకిస్తాన్ వైఖరిలో మార్పు

(1వ పేజీ తరువాయి)

తున్నారు.

భారత, పాకిస్తాన్ సంబంధాలను మెరుగు పరచటానికి తాను కృషి చేయదలచినట్టు జనరల్ అయూబ్‌ఖాన్ జనరల్ కరియప్పకు చెప్పారని కూడా తెలుస్తున్నది.

జనరల్ అయూబ్‌ఖాన్‌తో తాను స్నేహ పూర్వకంగా సంభాషణలు జరిపినట్టు జనరల్ కరియప్ప నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

భారత దేశంపై ఢాకా రేడియో విషప్రచారానికి చెప్పబడిన తర్వాత స్థానిక పత్రికలు కూడాతమ వైఖరిని మార్చుకొన్నాయి. విదేశాలలోని పాకిస్తాన్ కార్యాలయాలు కూడా దుష్ప్రచారాన్ని విరమించినట్టు చెప్పబడుతున్నది. ప్రభుత్వవైఖరిలోఈ మార్పుకు విదేశాంగ మంత్రి శ్రీ అంజార్ కాదిర్ కారకుడని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో

మా స్టాలుకు వచ్చి మా అగర్ బత్తీలను కొని వాటిని ప్రశంసించిన వారికి, ప్రదర్శనంలో మా స్టాలు అలంకరణను శ్లాఘించిన వారికి, జిల్లాల నుంచి కూడా అభినందనలు వ్రాసిన మా పోషకులకు

హృదయ పూర్వకంగా కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాము

ప్రదర్శనంలో రద్దీవల్ల మా అగర్ బత్తీలను కొనలేక పోయిన వారు మా షోరూముకు

నేడే విచ్చేయండి

మెట్రో అగర్ బత్తీకంపెనీ

నిజాంపాకోడ్, హైదరాబాద్

ఎల్లపుడు మా భారత దర్బార్ అగర్ బత్తీలనే వాడండి.

(Jamsheed)

నేడు 2 గంటలకు మ్యాటనీతో బ్రహ్మాండమైన విడుదల!

మన పురాణాలలోని ఒక సువర్ణాధ్యాయం...

మధురమైన సంగీతంతోను, మనోహరమైన డ్యాన్సులతోను మైమరపించే అద్భుత చిత్రం.

ఎమ్. ఏ. వి. పిక్చర్స్ సమర్పించు

సంపూర్ణ రామాయణం

(తెలుగు)

-: తారాగణం :-

పద్మిని

ఎన్.టి. రామారావు

శివాజీ గణేశన్

జి. వరలక్ష్మి

ఎమ్.ఎన్.రాజం

నాగయ్య

సంధ్య

కన్నాంబ

సంగీతం

సి. సోము

ఎమ్. ఏ. వేణు

-: ఒకేసారి విడుదల :-

దీపక్ మహాల్, హైదరాబాద్

రాజేశ్వర్, సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-00, 5-30, 9-15

(Trupia) — నమ్రియా రిలీజ్ —



నేటి నుంచి ప్రారంభం

ప్రభాత్ హైదరాబాద్ — ఫిబ్రవరి 22 వరకు ప్రతి రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

చిత్ర సికింద్రాబాద్ — ఫిబ్రవరి 15వ తేదీ వరకు ఆటలు: 2-30, 6-00, 9-30

ఇంకా లక్ష్మి వరంగల్

ప్రభాత్‌టాకీస్‌లో ప్రతిరోజు పగలు 10 నుంచి 1 గంట వరకు ఎడ్వాన్స్ బుకింగ్ గలదు.

(Bahar)